www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
18.02.2024
సంపుటి:2 సంచిక:128

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక




## అక్రమాల లోగిలి

హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో హాట్ టాపిక్ అక్రమ దందా
జీవో నెం.111 తొలగించకముందే ఆ భూముల్లో జోరుగా రియల్ వ్యాపారం
ఇప్పటికే సంపన్న వర్గాల చేతుల్లో భూములు

..మిగతా 3 లో



## ఘనంగా కేసీఆర్ బర్త్ డే

- గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ శుభాకాంక్షలు
- తెలంగాణ భవన్ లో అట్టహాసంగా వేడుకలు
- పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్
- రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల సంబరాలు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా తెలంగాణ గవర్నర్, సీఎం, పలువురు రాజకీయ నాయకులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఆయనకు గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ కార్యాలయం నుంచి వచ్చిన ప్రతినిధి తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం, శుభాకాంక్షలు తెలిపిన లేఖను అందజేశారు.

**సీఎం రేవంత్ రెడ్డి విషెస్..**

కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించి, సభలో ప్రతిపక్ష నాయకుడిగా సభను సజావుగా నడిపేందుకు తెలంగాణ సమాజాన్ని అభివృద్ధి పథం వైపు నడిపేందుకు వారికి దేవుడు పూర్తిస్థాయి శక్తిని ఇవ్వాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ లీడర్లతో మాజీ మంత్రి కేటీఆర్, కేసీఆర్ బర్త్‌డే వేడు



కల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసిన తరువాత కేసీఆర్ డాక్యుమెంటరీ వీక్షించారు. మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్సీ కవితలు తమ అధికార 'ఎక్స్' వేదికల్లో కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. నల్గొండలోని శాసన మండలి చైర్మన్‌గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంపు ఆఫీస్‌లో మాజీ సీఎం కేసీఆర్ 70వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా చేసుకున్నారు. గుత్తా సుఖేందర్, జడ్పీ చైర్మన్‌బండా నరేందర్ రెడ్డి, గుత్తా కుమారుడు అమిత్ రెడ్డి కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్ కు బర్త్‌డే

..మిగతా 2 లో

తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులపై.. పాలక, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఇరిగేషన్‌పై అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్వేతపత్రం అగ్గికి ఆజ్యం పోసినట్లయింది. 'తప్పు మీది' అంటే.. 'మీదే' అంటూ బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యులు పరస్పరం వాదోపవాదనలకు దిగారు. దీంతో అసలు ఇంతకు ప్రాజెక్టుల విషయంలో తప్పెవరిది? గోబెల్స్ ప్రచారమెవరిది? అసలు నిజమేంటి? అనే చర్చ మొదలైంది.



## 'కాళేశ్వరం' పాపాలకు..
# మామా అల్లుండ్లే కారణం

- నాడు 'మేడిగడ్డ' వద్ద వద్దని రిటైర్డ్ ఇంజినీర్ల రిపోర్ట్
- అక్కడ బ్యారేజ్‌కట్టాలని పట్టు పట్టిందే కేసీఆర్
- ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వ ఖజానా కొల్లగొట్టిండ్రు
- బీఆర్ఎస్ అవకతవకలపై సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్
- అసెంబ్లీలో వైట్ పేపర్ రిలీజ్ చేసిన మంత్రి ఉత్తమ్
- చర్చ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వార్
- కాగ్ రిపోర్ట్ ఆధారంగా చర్యలుంటయ్: ఉత్తమ్ వార్నింగ్
- ప్రాజెక్టు పిల్లర్లు చీలిపోతే పగుళ్లు అంటున్రు..
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆవేదన





**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో నీళ్ల పంచాయితీ పీక్‌స్టేజీకి చేరింది. సాగునీటి ప్రాజెక్టులపై చర్చలతో అసెంబ్లీ దద్దరిల్లింది. శనివారం ఇరిగేషన్‌శాఖపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. విడుదల చేసిన శ్వేతపత్రంపై చర్చ సందర్భంగా పాలక, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. సభలో వైట్ పేపర్‌ను ప్రవేశపెట్టిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. కాళేశ్వరం పేరుతో గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దోపిడీ చేసిందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. పైగా తమపై గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. డిజైన్, నిర్మాణ లోపాలు, ఓఅండ్ఎం పర్యవేక్షణ లోపం కారణంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. 100 ఏండ్లు ఉండాల్సిన బ్యారేజీ.. కేవలం మూడేండ్లలో కుప్పకూలిపోయే స్థితికి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుంగిపోయిన బ్యారేజీ, పియర్ 20 కింద నుంచి పైవరకు ఏర్పడిన పగుళ్లను ప్రజంటేషన్ ద్వారా మంత్రి వివరించారు. తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరం, అన్నారం, మేడిగడ్డ సహా ఇతర ప్రాజెక్టులపై ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులు, రాష్ట్ర ప్రజలకు వివరించారు.

**అన్నారం బ్యారేజ్‌నుంచి లీకులు..**

అన్నారం బ్యారేజీలో శుక్రవారం నుంచి లీకులు మొదలయ్యాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ప్రాజెక్టు నిర్మాణం తర్వాత కనీసం ఇన్‌స్పెక్షన్‌కూడా లేకుండా ప్రారంభించారని మండిపడ్డారు. అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టుల్లో అసలు నీరు నింపొద్దని ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టు ఇచ్చినట్లు మంత్రి ఉత్తమ్ చెప్పారు. కాళేశ్వరం , దాని అనుసంధానంగా నిర్మించిన ప్రాజెక్టులో డిజైన్, నిర్మాణంలో లోపం ఉన్నట్లు విజిలెన్స్ రిపోర్టు బయటపెట్టిందన్నారు మంత్రి ఉత్తమ్. కాగ్ రిపోర్ట్ ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసినా.. ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేకపోయారని మంత్రి ఉత్తమ్‌విమర్శించారు. శ్రీశైలం జలాశయాలు ఏపీకి తరలించేలా అప్పటి సీఎం కేసీఆర్ సహకరించారని ఆరోపించారు. ఆర్డీఎస్‌పై గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అక్కడి రైతులకు సాగునీరు అందడంలేదన్నారు. కృష్ణాజలాలను ఏపీకి తాకట్టు పెట్టి దక్షిణ తెలంగాణకు

..మిగతా 2 లో

## ముఖం లేకనే కేసీఆర్‌అసెంబ్లీకి వస్తలేడు..





- హరీశ్‌రావు డబ్బులు తీసుకొచ్చే పోస్ట్ మెన్
- ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
- శాసన సభలో మంత్రి వెంకట్‌రెడ్డి వర్సెస్ హరీశ్

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణ అసెంబ్లీలో శనివారం అధికార ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ప్రభుత్వం ఇరిగేషన్‌శాఖపై వైట్ పేపర్‌రిలీజ్‌చేసింది. దానిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతుండగా.. ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కల్పించుకున్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చిన తర్వాతనే నీటిరంగంపై చర్చ కొనసాగాలని తెలిపారు. పాపాల భైరవుడు కేసీఆర్‌ను సభకు పిలవాలి అని ఆయన స్పీకర్‌ను కోరారు. ముఖం లేక అసెంబ్లీకి రావడం లేదని కోమటిరెడ్డి దుయ్యబట్టారు.. హెలికాప్టర్‌లో కూర్చోని నల్లగొండకు పోవచ్చు కానీ, సభకు మాత్రం రాలేరా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ నల్లగొండను నాశనం చేశారని మంత్రి వెంకట్‌రెడ్డి ఫైర్‌అయ్యారు. మాపై మాట్లాడిన భాష దారుణంగా ఉందని ఆయన సీరియస్‌అయ్యారు.'సీఎంను, తనను కూడా అరే తురే అంటున్నారు.. అన్ పార్లమెంటరీ భాష మాట్లాడారు. సభకు వచ్చి క్షమాపణ చెప్పాలి' అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. అయితే, వెంకట్ రెడ్డి కామెంట్స్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు.
కాగా, కోమటిరెడ్డి వ్యాఖ్యలను విత్‌డ్రా చేసుకోవాలని హరీశ్ రావు స్పీకర్ ను కోరారు. దీంతో కాంగ్రెస్ బీఆర్ఎస్ సభ్యుల మధ్య

..మిగతా 2 లో



## మేడారం జాతరకు ఆర్టీసీ రెడీ

- పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి సీతక్క
- మేడారంలో ఆర్టీసీ బేస్ క్యాంప్ ప్రారంభం
- 6 వేల ప్రత్యేక బస్సులు అందుబాటులోకి..

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం మేడారంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం ఏర్పాటు చేసిన టీఎస్‌ఆర్టీసీ బేస్ క్యాంపును రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం ప్రారంభించారు. మేడారం జాతర ఈ నెల 21 నుంచి 24 వరకు జరుగుతుండగా.. భక్తుల రద్దీ దృష్ట్యా ఈ నెల ఆదివారం నుంచి 25వ తేది వరకు 8 రోజుల పాటు ప్రత్యేక బస్సులను సంస్థ తిప్పుతున్నట్లు తెలిపారు. అమ్మవార్లను దర్శించుకుని తిరిగి గమ్యస్థానానికి చేరుకునే భక్తులు క్షేమంగా తమ తమ గమ్యస్థానాలకు చేర్చేందుకు వీలుగా ఏర్పాటు చేసిన

..మిగతా 2 లో



## కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్

- పార్టీని వీడనున్న మాజీ సీఎం కమల్ నాథ్ ?
- బీజేపీలో చేరే అవకాశం
- సోషల్ మీడియా అకౌంట్ల నుంచి కాంగ్రెస్ బయో తొలగించిన కుమారుడు
- అనుమానాలకు మరింత బలం
- మధ్యప్రదేశ్ లో పార్టీకి గట్టి ఎఫెక్ట్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఆ పార్టీ సీనియర్ లీడర్ కమల్‌నాథ్ కమలం గూటికి చేరుతారని ప్రచారం జోరందుకుంది. కమల్‌నాథ్ కుమారుడు నకుల్‌నాథ్ తన సోషల్‌మీడియా బయో నుంచి కాంగ్రెస్‌ను తొలగించడం ఈ ప్రచారానికి బలం చేకూర్చినట్లయింది. మరోవైపు కమల్‌నాథ్

..మిగతా 2 లో

## కమనీయం.. రామలింగేశ్వరుడి కల్యాణం

### శివనామస్మరణతో మార్మోగిన చెర్వుగట్టు



- వైభవంగా పార్వతీ జడల రామలింగేశ్వరుడి పెండ్లి
- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే 'వేముల' దంపతులు
- కల్యాణ మహోత్సవానికి హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- చెర్వుగట్టును అభివృద్ధి చేస్తానని కోమటిరెడ్డి హామీ..

**నార్కట్‌పల్లి, విశాల భారతి:**

త్రేతాయుగంలో వెలసి సమస్త ప్రజలకి ఇలవేల్పుగా నిలుస్తున్నా.. పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం శనివారం కన్నుల పండువగా సాగింది. నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలో రథసప్తమి సూర్య జయంతిని పురస్కరించుకొని ఇక్ష్వాద్రి క్షేత్రంలో పార్వతీ జడల రామలింగేశ్వరుడిని వేదమంత్రోచ్ఛారణల మధ్య మేళ తాళా మేళాలతో మంగళ వాయిద్యాలతో పలు రకాల పుష్పాలతో స్వామివారికి అలంకరణ చేసి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రోడ్లు భవనాల శాఖ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని స్వామివారికి తలంబ్రాలు పోసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి కల్యాణానికి తలంబ్రాలు సమర్పించేందుకు భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. దీంతో శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోయింది. ఫిబ్రవరి 14 నుంచి 21 వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. ఆదివారం అగ్నిగుండాలు నిర్వహిస్తారు. భక్తుల కొంగుబంగారమైన


..మిగతా 2 లో



## స్టూడెంట్ల బాధ్యతలు మీరు తీసుకోండి..
## మీ స్కూల్‌బాధ్యత నేను తీసుకుంటా..

- హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి

– బాలికల గురుకుల స్కూల్‌వార్షికోత్సవానికి హాజరు



నింగిలోకి దూసుకెళ్లిన
ఎస్ఎల్వీ-ఎఫ్ 14

..మిగతా 2 లో

# ముఖం లేకనే కేసీఆర్ అసెంబ్లీకి వస్తలేడు..

**మొదటిపేజీ తరువాయి**

వాగ్వాదం చోటు చేసుకుంది. ఇక, హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రధాన ప్రతిపక్ష నేతపై మాట్లాడిన భాషను బేషరతుగా విత్‌డ్రా చేసుకోవాలన్నారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలను సభా రికార్డుల నుంచి తొలగించాలన్నారు. కోమటిరెడ్డి మంత్రిగా ఆయన ఎప్పుడు ఏం మాట్లాడుతాడో ఆయనకే అర్థం కాదన్నారు. 'బయట మాట్లాడిన మాటలను సభలో మాట్లాడటం సరికాదు' అని హరీశ్ రావు అన్నారు. పీసీసీ ప్రెసిడెంట్‌గా రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు 'కాల్చి పారేయాలి, ఉరితీయాలి' అని మాట్లాడిన విషయాన్ని గుర్తు చేయాలన్నారు.

హరీశ్.. పోస్ట్‌మెన్‌మాత్రమే...

హరీశ్ రావు పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు గుప్పించారు. హరీశ్ రావు ఒక పోస్ట్ మెన్ .. కాంట్రాక్టర్ల కాడ డబ్బులు తీసుకోచ్చే పని చేస్తాని విమర్శించారు. ప్రాజెక్టులను డిజైన్ చేసే దగ్గర నుంచి పూర్తి అయ్యేదాక అంతా ఇంజినీర్ తానై చూసుకున్నా అని చెప్పిన కేసీఆర్.. ఇప్పుడు ఇరిగేషన్ పై చర్చ నడుస్తుంటే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేసీఆర్ వచ్చి మాట్లాడితే బాగుంటుందని తెలిపారు. హరీశ్ రావు ఒక పోస్ట్ మెన్.. కాంట్రాక్టర్ల నుంచి డబ్బు సంచులు తీసుకుచ్చి ఇచ్చే వాడని విమర్శించారు. 2013 ఎన్నికల ప్రచారానికి సూర్యాపేటలో బీఆర్ఎస్ నాయకులు బహిరంగ సభలో ఓ మాట తమ పై దూషణలు చేశారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం తరుగుతలేదని రేపు తెలంగాణ వచ్చిన తర్వాత ఇక్కడే కుర్చీ వేసుకుని ప్రాజెక్టును పూర్తి చేస్తానని వాగ్దానాలు చేశారని గుర్తుచేశారు. అది పూర్తి చేసి ఉంటే పోతిరెడ్డి పాడు ఉండక పోతుండేదని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు.



# కమనీయం.. రామలింగేశ్వరుడి కల్యాణం

**మొదటిపేజీ తరువాయి**

స్వామి వారి కల్యాణాన్ని తిలకించి వారు తెచ్చిన తలంబ్రాలను స్వామివారికి సమర్పించారు. ఆలయ పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయ అధికారులు, పాలక వర్గ సభ్యులు భక్తులకు అన్ని వసతులు కల్పించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజలు పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని కరోనా లాంటి మహమ్మారి మళ్లెప్పుడూ రాకుండా ఆరోగ్యంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నానని చెరువుగట్టు గుట్టపై మరిన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తానని, చెర్వుగట్టుకు రెండో ఘాట్ రోడ్డు,భక్తులు నిద్రించేందుకు మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాబోయే మూడు నెలల్లో బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేస్తామని మంత్రి వెంకట్‌రెడ్డి అన్నారు. మొదటి విడతలో 60 వేల ఎకరాలకు నీటి విడుదల చేస్తామని చెప్పారు. అదే రోజు మహాత్మాగాంధీ యూనివర్సిటీ, చెర్వుగట్టుపై సీఎం రేవంత్ రెడ్డిచే సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. జిల్లాలో ప్రస్తుతం నీళ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రాబోయే కాలంలో బ్రాహ్మణ వెల్లంల, ఎస్ఎల్ బీసీ, డిండి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కరించి పేదల గుండెల్లో ఉంటామన్నారు. కల్యాణ మహోత్సవానికి భక్తులు కట్నాల రూపంలో సమర్పించిన ఆదాయాన్ని లెక్కించగా రూ .9లక్షల 9వేలు వచ్చాయని చెప్పారు. గత ఏడాది.. బ్రహ్మోత్సవాల కంటే ఈ సంవత్సరం రెట్టింపు ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కె. మహేందర్ కుమార్, ఆర్డీవో ఎన్. రవి, డీఎస్పీ కె.శివరాం రెడ్డి, దేవస్థాన ఈవో నవీన్, దేవాదాయశాఖ డివిజన్ పరిశీలకురాలు ఎం వెంకటలక్ష్మి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, సీఐ నాగరాజు, ఎస్ఐలు అంతిరెడ్డి, సైదా బాబు, నార్కట్‌పల్లి మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తుల ఊషయ్య, నాయకులు పుల్లెంల అచ్చాలు, నేతకాని కృష్ణ, రేగట్టె నరసింహారెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి,రేగట్టె రాజశేఖర్ రెడ్డి, నార్కట్పల్లి ఏపీజీవీ బ్యాంక్ అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు ఆర్టీసీ రెడీ

**మొదటిపేజీ తరువాయి**

క్యూ లైన్స్ ను ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు.

**55 ఎకరాల విస్తీర్ణంలో తాత్కాలిక బస్టాండ్**

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ నేతృత్వంలో అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారని చెప్పారు. జాతర 55 ఎకరాల విస్తీర్ణంలో తాత్కాలిక బస్టాండ్ తో కూడిన బేస్ క్యాంపును ఏర్పాటు చేశామని చెప్పారు. అంతేకాదు బేస్ క్యాంప్ లో 7 కిలో మీటర్ల పొడవునా 50 క్యూ లైన్లను నిర్మించినట్లు వివరించారు.

**6 వేల ప్రత్యేక బస్సులు**

భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6 వేల ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోందని తెలిపారు. దాదాపు 15 వేల మంది ఆర్టీసీ సిబ్బంది జాతర కోసం పని చేస్తున్నారని.. సిబ్బందికి సరిపడా విశ్రాంతి గదులు ఏర్పాటు చేశామని చెప్పారు.

పైసా ఖర్చు లేకుండా దర్శనం చేసుకునే ఏకైక జాతర మేడారం అని సీతక్క అన్నారు. గతంలో వేలాది మంది భక్తులు కాలినడకన వచ్చి తల్లులకు మొక్కులు చెల్లించుకునే వారన్నారు. కానీ నేడు సీఎం రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం ఏర్పాటు చేసారని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులు, అధికారులు ఓపికతో బస్సులు నడపాలని, భక్తులతో మర్యాదగా వ్యవహరించాలని మంత్రి సీతక్క కోరారు.ఆర్టీసి ఉద్యోగులు ఆడుతూ పాడుతూ పనిచేసి ప్రయాణం చేసే భక్తులు సంతోషంగా వచ్చి వెళ్లేలా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. గత జాతరతో పోలిస్తే ఈ సారి జాతరకు ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు అరవై ఎకరాల స్థల విస్తీర్ణంలో సువిశ్శాల బస్టాండ్ ప్రాంగణం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ 18తేదీ నుంచి 25వ తేదీ వరకు భక్తులకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, వరంగల్ ఆర్ ఎం శ్రీలత, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్

**మొదటిపేజీ తరువాయి**

సైతం ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నట్లు సమాచారం. ఆయన బీజేపీ నేతలతో సమావేశమవుతారని తెలుస్తోంది.

మధ్యప్రదేశ్‌లో 29 లోక్‌సభ స్థానాలు ఉండగా.. 2019 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క స్థానాన్ని మాత్రమే గెలుచుకుంది. అది కూడా కమల్‌నాథ్ కుమారుడు నకుల్‌నాథ్ ఛింద్వాడాలో గెలిచారు. ప్రస్తుత పరిస్థితుల్లో కమల్‌నాథ్ ఫ్యామిలీ కాంగ్రెస్‌ను వీడితే మధ్యప్రదేశ్‌లో ఆ పార్టీకి తీవ్ర నష్టం కలిగించే అవకాశాలున్నాయి. కమల్‌నాథ్ కుటుంబానికి ఛింద్వాడ కంచుకోట. ఇక్కడ నుంచి వరుసగా 9 సార్లు కమల్‌నాథ్ కుటుంబసభ్యులే గెలిచారు. ఇప్పటికే ఇండియా కూటమి నుంచి మిత్రపక్షాలు ఒక్కొక్కటిగా దూరమవుతుండగా.. ఇక దశాబ్దాలుగా పార్టీని అంటిపెట్టుకున్న నేతలు సైతం ఒక్కొక్కరు హస్తం పార్టీకి గుడ్‌బై చెప్తున్నారు. ఇటీవల మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ సైతం హస్తం పార్టీని వీడి కాషాయ కండువా కప్పుకున్నారు. ఇక పార్టీలో చేరిన రెండో రోజే ఆయనను మహారాష్ట్ర నుంచి రాజ్యసభకు నామినేట్ చేసింది బీజేపీ.

# ఘనంగా కేసీఆర్ బర్త్ డే

**మొదటిపేజీ తరువాయి**

విషెస్‌తెలిపారు. సాధించుకున్న రాష్ట్రాన్ని మన హక్కులను కూడా పరిరక్షించేలా కేసీఆర్‌కు ఆ భగవంతుడు ఆరోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. కేసీఆర్ జన్మదిన వేడుకలను వేములవాడలో నియోజకవర్గ ఇన్‌చార్జి చెలిమడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మొక్కులను చెల్లించారు. ఆలయం ఎదుట కేక్ కోసి పండ్లు పంపిణీ చేశారు.పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. 'గిఫ్ట్ ఏ స్మైల్' కింద పేద మహిళలకు గృహాన్ని నిర్మించి ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయన అభిమానులు కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా వేడుకలు చేసుకుంటున్నారు.

# 'కాళేశ్వరం' పాపాలకు..
# మామా అల్లుండ్లే కారణం

**మొదటిపేజీ తరువాయి**

అన్యాయం చేశారని విమర్శించారు. మిడ్ మానేరు, ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీళ్లు ఇచ్చి.. కాళేశ్వరం అని చెప్పారని మంత్రి ఉత్తమ్‌వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఉపయోగం ఎంతో తెలియదు కానీ.. ఏటా కరెంట్ బిల్లు మాత్రం రూ. 10 వేల కోట్లు ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ శాఖ ప్రాజెక్టుల కోసం రూ. 84 వేల కోట్ల అప్పు తెచ్చారని మంత్రి ఉత్తమ్‌చెప్పారు. 'గత ప్రభుత్వం చేసిన ప్రతి రూపాయికి వచ్చే ప్రయోజనం 52 పైసలే.. కాంట్రాక్టర్లకు రూ.వేల కోట్లు లబ్ధి చేకూర్చినట్లు కాగ్ నివేదికలో చెప్పిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు.

**కాళేశ్వరం తెలంగాణకు కళంకం..**

**– సీఎం రేవంత్‌రెడ్డి**

బీఆర్ఎస్‌పై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాళేశ్వరం తెలంగాణకు వరప్రదాయిని కాదన్న సీఎం రాష్ట్రానికి అదొక కళంకంలా మారిందంటూ సంచలన ఆరోపణలు చేశారు. చేసిన తప్పులు ఒప్పుకోకుండా ఎదురుదాడి చేయడం కరెక్ట్ కాదన్నారు. "నీటిపారుదల రంగంపై విపక్షాలు అభిప్రాయం చెప్పాయి. గత ప్రభుత్వం గోదావరి ప్రాజెక్టులపై విశ్రాంత ఇంజినీర్లతో కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదికను సభ ముందు ఉంచుతున్నా. తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మరోచోట ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు ఇక్కడే పునాది పడింది. గత ప్రభుత్వం తప్పులు అంగీకరించి తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పి ఉంటే బాగుండేది. వారు చేసిన తప్పులను అంగీకరించి సలహాలు ఇస్తే కొంతమేరకైనా సమాజం అభినందించేది. తప్పులు అంగీకరించకుండా ఎదురుదాడి చేస్తున్నారు. మంత్రి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తే తప్పుల తడక అంటున్నారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. ఈ కాళేశ్వరం పాపాలకు మామా అల్లుండ్లే కారణం. " అని రేవంత్ మండిపడ్డారు.

**పిల్లర్లు చీలిపోతే పగుళ్లు అంటున్రు..**

**– డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

ఆర్థిక మంత్రి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో వచ్చింది చిన్న పగులు అని అంటున్నారని... అది పగులు కాదని, నిట్ట నిలువునా చీలిపోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ నిర్మాణమే కాదు, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు కూడా ఇదే పరిస్థితికి వస్తాయని ఎన్ డీఎస్ఏ చెప్పిందన్నారు. ఇదేదో మేము ఊహించి చెప్పడం లేదని, జ్యోతిష్యం కాదని.. నిపుణుల చెప్పిన మాట అంటూ మల్లు భట్టి విక్రమార్క సభలో చెప్పారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావును ఊటంకిస్తూ... డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మొబిలైజేషన్ అడ్వాన్స్ తీసుకున్న కాంట్రాక్టర్లతో ఎందుకు పని చేయించలేదని అడిగారు. ఎస్సారెస్పీ, దేవాదుల, రాజీవ్ సాగర్లను పూర్తిచేస్తే 32 లక్షల ఎకరాలకు నీళ్లు అందేవి. వీటిని వదిలేసి లక్ష 72 వేల కోట్లకు బడ్జెట్ పెంచి కాళేశ్వరం కట్టారని అన్నారు. ఇల్లు కట్టుకుంటేనే మనం ఇంజినీర్‌ను పెట్టుకుంటాం.. అట్లాంటిది లక్షల కోట్ల రూపాయలతో కడుతున్న కాళేశ్వరం విషయంలో కెసిఆర్ చేసింది ఏమిటని ప్రశ్నించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టును నేనే కడతానంటూ... ఇప్పుడు ఏ పరిస్థితికి తీసుకు వచ్చారో చూడండి.. మీరు కట్టిన కాళేశ్వరం నిట్ట నిలువునా చీలిందని.. హరీష్‌రావుకు గత గవర్నర్ హరీశ్ రావుకు కాళేశ్వరరావు అని పేరు పెట్టారని.. ఇప్పుడు కూలిన కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి తప్పు ఒప్పుకోవాలని' బట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

**కాళేశ్వరంను తక్కువ చేసి చూపుతున్నారు..**

**– మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**

కాళేశ్వరం ఆయకట్టును తక్కువచేసి చూపుతున్నారంటూ.. ప్రభుత్వానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు కౌంటర్ ఇచ్చారు. కాళేశ్వరం పరిధిలో 20 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగిందని, ప్రాజెక్టులపై ప్రజంటేషన్ తప్ప ప్రభుత్వం రోడ్‌మ్యాప్ లేదనీ చెప్పారు. మేడిగడ్డ కుంగడం దురదృష్టకరమన్న హరీశ్‌రావు, వానాకాలం వచ్చేలోపు దాన్ని రిపేర్ చేయించాలన్నారు. తమపై కోపంతో బ్యారేజ్ రిపేర్ చేయించకుండా రైతులను ఇబ్బంది పెట్టొద్దని హరీశ్‌రావు హితవు పలికారు. సాగునీటిపై ముదిరిన ఈ సమరం.. ఈ అసెంబ్లీ సెషన్‌తో ముగుస్తుందా? కంటిన్యూ అవుతుందా చూడాలి.






# స్టూడెంట్ల బాధ్యతలు మీరు తీసుకోండి..

- 'మీ స్కూల్‌బాధ్యత నేను తీసుకుంటా'..
- హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి
- బాలికల గురుకుల స్కూల్ వార్షికోత్సవానికి హాజరు

**వరంగల్, విశాల భారతి:**

కొడకండ్ల మండలం మొండ్రయి గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన స్కూల్‌వార్షికోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. స్టూడెంట్లతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. 'బాలికలు చదువుల్లో ముందుంటారని, అది మీరు నిజం చేస్తారని అనుకుంటున్న.. తల్లితండ్రుల సంతోషం కంటే మనకు ఏది ముఖ్యం కాదు.. చదువుపై శ్రద్ధ పెట్టండి.. ఉన్నత శిఖరాలకు చేరుకోండి, నేటి బాలలే రేపటి పౌరులని అంటారు. మీ జీవిత లక్ష్యంపై గురి పెట్టండి, విజయాలు మీ చెంతకు చేరుతాయి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి మీ ఉన్నత చదువుల్లో తోడుంటుంది. మీ కలలు సాకారం చేసుకోండి, మీ అందరినీ చూస్తుంటే చాలా సంతోషం కలుగుతోంది. ఇంత మంది ఝాన్సీ, యశస్విని లు ఉన్నారా? అని.., పాఠశాల ఉపాధ్యాయులకు ఒకటే చెపుతున్న పిల్లల బాధ్యత మీరు తీసుకోండి.. మీ పాఠశాల బాధ్యత నేను తీసుకుంటా..' అని ఝాన్సీరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం, స్టూడెంట్లు , వారి తల్లిదండ్రులు, పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.




# ఘనంగా టీఎన్జీవో నేత ఉమర్‌ఖాన్‌బర్త్‌డే వేడుకలు

- కేక్‌కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపిన ముజీబ్

**విశాల భారతి, సిటీబ్యూరో:**

టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమర్ ఖాన్ 58వ బర్త్‌డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నాంపల్లిలోని జిల్లా ఆఫీస్‌లో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో కేక్‌కట్ చేయించి ఉమర్‌ఖాన్‌ను శాలువాతో సన్మానించారు. హాజరైన యూనియన్‌హైదరాబాద్‌జిల్లా అధ్యక్షుడు ముజీబ్‌కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముజీబ్‌మాట్లాడుతూ.. ఉమర్ ఖాన్ ఆయురారోగ్యాలతో ఉండాలని, భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. టీఎన్జీవో యూనియన్ ఎల్లప్పుడూ ఉద్యోగుల శ్రేయస్సు కోసం పనిచేస్తోందని ముజీబ్‌ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం నాయకులు టి.పర్వతాలు, జి.రమణా రెడ్డి, జిల్లా సభ్యులు కేఆర్‌రాజ్ కుమార్, కుర్రాడి శ్రీనివాస్, నరేశ్‌కుమార్, బొల్లిగిద్ద శంకర్, వైదిక్‌శాస్త్రి, శ్రీధర్ నాయుడు, ముహమ్మద్ అబ్దుల్ వహీద్, రామకృష్ణారెడ్డి, సయ్యద్ మహ్మద్‌కమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# నింగిలోకి దూసుకెళ్లిన ఎస్‌ఎల్‌వీఎఫ్ 14

- ఇన్‌శాట్-3డీఎస్ సక్సెస్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఇస్రో మరో కీలక పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసింది. మరో కీలకమైన ప్రయోగాన్ని భారత అంతరిక్ష పరిశోధన సంస్థఇస్రో విజయవంతంగా నిర్వహించింది. ఇన్‌శాట్ 3డీఎస్ అనే కొత్త వెదర్ శాటిలైట్‌ను ప్రయోగించింది.ఈ ఉపగ్రహాన్ని మోసుకొని ఎస్‌ఎల్‌వీఎఫ్ 14 నింగిలోకి దూసుకెళ్లింది. గతంలో ప్రయోగించిన ఇన్‌శాట్ 3 డీ, ఇన్‌శాట్ 3 డీఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగానే ఈ ప్రయోగాన్ని ఇస్రో చేపట్టింది. నిర్ణయించిన ప్రకారం ఈ సాయంత్రం 5.35 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి ఈ ప్రయోగాన్ని చేపట్టారు.

దాదాపు 2,275 కిలోల బరువైన ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పేలోడ్లున్నాయి.. శాటిలైట్ విజయవంతంగా కక్షలోకి చేరడంతో శాస్త్రవేత్తలు, సిబ్బందిని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్ అభినందించారు. వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరిక కోసం భూమి, సముద్ర ఉపరితలాల పర్యవేక్షణ సంబంధించిన పూర్తి సమాచారాన్ని భూమికి పంపించేందుకు ఈ ఇన్సాట్ 3డీఎస్ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపించింది. తుఫానులు, భూకంపాలు, పిడుగులు, సునామీలను ఇవి ఖచ్చితంగా అంచనా వేస్తాయి. దీని వల్ల భారత్ మరింత అప్రమత్తంగా రైతులకు వాతావరణ సమాచారాన్ని అందించే వీలు కలుగుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ ప్రయోగానికి రూ.500 కోట్లకు పైగానే ఖర్చయినట్లు ఇస్రో వర్గాలు తెలిపాయి.

ఈ నిధులను కేంద్ర భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ సమకూర్చింది. భూమి నుంచి 3,67,866 కిలో మీటర్ల ఎత్తులో ఉన్న జియో స్టేషనరీ కక్ష్యలో ఈ ఇన్సాట్ 3డీఎస్ శాటిలైట్‌ను జీఎస్ఎల్వీఎఫ్ 14 ప్రవేశ పెట్టనుంది. ఆ తర్వాత ఇన్సాట్ 3డీఎస్ ఉపగ్రహం రాకెట్ నుంచి విడిపోయి అంతరిక్షంలోని భూకక్ష్యలోకి చేరుతుంది. ఈ ఉపగ్రహం ఐదు నుంచి పది సంవత్సరాలు పనిచేస్తుంది.

మరోవైపు ఇస్రో గతంలో పంపించిన ఓ ఉపగ్రహాన్ని దాని కక్ష్య నుంచి భూ కక్ష్యలోకి తీసుకువచ్చి.. ఆపై హిందూ మహాసముద్రంలో పడేసింది. అంతరిక్షంలోని వివిధ కక్ష్యల్లో పెరిగిపోతున్న పాత ఉపగ్రహాలను తొలగించే ప్రక్రియలో భాగంగా దాదాపు 17 ఏళ్ల క్రితం ప్రయోగించిన కార్టోశాట్ 2 శాటిలైట్‌ను తాజాగా భూ వాతావరణంలోకి తీసుకువచ్చి.. అక్కడి నుంచి హిందూ మహా సముద్రంలో పడేలా చేసింది. ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నం 3.48 గంటలకు ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి అయ్యిందని ఇస్రో తాజాగా వెల్లడించింది.




# పుస్తకాల పండుగకు పోటెత్తుతున్నరు..

- ఎన్టీఆర్ స్టేడియంలో బుక్ ఫెయిర్ కు అనూహ్య స్పందన
- భారీగా తరలివస్తున్న పుసక్త ప్రేమికులు
- పలు పుస్తకాలు ఆవిష్కరిస్తున్న రచయితలు, కవులు
- రేపటితో ముగియనున్న బుక్‌ఫెయిర్

**విశాల భారతి, సిటీ బ్యూరో:**

తెలుగు భాషకు పట్టం కడుతూ అన్ని భాషలకు ప్రాధాన్యమిస్తూ.. హైదరాబాద్‌లోని గంగా జమునా తెహజీబ్ సంస్కృతికి నిలువుటద్దంగా నిలుస్తోంది.. హైదరాబాద్ బుక్ ఫెయిర్. ఫిబ్రవరి 9 నుంచి 19 వరకు ఎన్టీఆర్ స్టేడియం (తెలంగాణ కళాభారతి)లో ఈ పుస్తక ప్రదర్శన జరగనున్నది. మనకు మనంగా చదువుకుని పొందిన జ్ఞానాన్ని ఇతరులకు పంచిపెట్టాలని, ఎవరికైతే జ్ఞానం అందక అన్నింటిలో వెనుకబడి ఉన్నారో.. వాళ్లకు జ్ఞానాన్ని అందించే పనినే కవులు, రచయితలు, కళాకారులు, సృజనకారులు, సామాజిక కార్యకర్తలు, కలం యోధులు ప్రతి కాలంలో చేస్తూ వస్తున్నారు.

ప్రపంచాన్ని మార్చగల శక్తి పుస్తకానికుంది. భావితరాల్ని తీర్చిదిద్దే శక్తి తరగతి గదికి ఉంది, మకిలిపట్టిన సమాజం బూజు దులిపే పనిముట్లుగా పుస్తకాలు ఉపయోగపడతాయన్న అచంచల విశ్వాసంతో హైదరాబాద్ బుక్ ఫెయిర్ 3 దశాబ్దాల కాలంగా ముందుకు సాగుతోంది. 'చినిగిన చొక్కనైనా తొడుక్కో' కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అన్నారు గురజాడ. ఆ మాటను నిజం చేస్తూ ఈ నెల 9 నుంచి పుస్తకాల పండుగ ప్రారంభం కానుంది. పుస్తకం మనిషిని జ్ఞానం వైపు నడిపిస్తుంది. కొత్త విజ్ఞానాన్ని తెలుసుకునేందుకు పుస్తకమే పునాది. హక్కుల కోసం ఉద్యమించేలా పురిగొల్పేది పుస్తకమే. ప్రపంచ స్థితిని, గతిని మార్చింది అక్షరమే. అన్యాయాలు, అణిచివేతలు, దోపిడీ పీడనలు, అజ్ఞానం నుంచి విజ్ఞానం వైపు నడిపించేది పుస్తకమే. సాహితీ ప్రియులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పుస్తకాల పండుగ రానే వచ్చింది. మనలోని కారుచీకట్లను తొలిగించి జ్ఞాన వెలుతురును ప్రసరింపజేసేందుకు నగర లోగిళ్లలో సందడి చేస్తున్నది. ఆత్మీయంగా పలకరించి హస్తభూషణంగా మారుతున్నది.




దేశంలోనే అతిపెద్ద పుస్తక ప్రదర్శనగా పేరుగాంచిన హైదరాబాద్ పుస్తక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంటున్నది. తెలంగాణ కళాభారతి (ఎన్టీఆర్ స్టేడియం)లో హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఈ నెల 19 వరకు పుస్తక ప్రియులను అలరించనున్నది ఈసారి బుక్ ఎగ్జిబిషన్‌లో మొత్తం 360 స్టాళ్లు ఉండనున్నాయి. 10లక్షల పుస్తకాలు.. ప్రదర్శనలో కొలువుదీరనున్నాయి. ఈ సాహిత్య వేడుకను హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతియేటా నిర్వహిస్తున్న విషయం విదితమే. అయితే పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం బుక్ ఫెయిర్ సొసైటీకి ప్రోత్సాహాన్ని అందజేస్తున్నది.




జీవవైవిధ్యానికి నిలయంగా ఉన్న జీవో నెం. 111 పరిధిలో చేపట్టిన డ్రీమ్ వ్యాలీ చేపట్టిన ఇమేజిన్ లగ్జరీ విల్లా... అక్రమాలకు నిలయంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా జంట జలాశయాల పరివాహక ప్రాంత భూములను వ్యాపారంతో చెరబడుతున్నారు. ఒకప్పుడు చారిత్రక నగరానికి తాగునీటిని అందించిన జంట జలాశయాలను కాపాడాలనే లక్ష్యంతో ఇన్నాళ్లు అమలులో ఉన్న జీవో నెం. 111ను రద్దు చేస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. ఇదే అదనుగా భావించిన కొందరు రియల్ వ్యాపారులు అధికార మదంతో ఉన్న భూములను చేజిక్కించుకోని రియల్ ఎస్టేట్ కార్యాకలాపాలను నిర్వహిస్తున్నారు. పర్యావరణ కేంద్రంగా, జంట జలాశయాల పరివాహక ప్రాంతాన్ని కాంక్రీకట్ జంగిల్‌గా మార్చేస్తున్నారు. అలాంటి వాటిల్లో జీవో నెం. 111 భూముల్లో అత్యంత చర్చనీయాంశమైన అక్రమ ప్రాజెక్టులలో డ్రీమ్ వ్యాలీ ఇమేజిన్ ఒకటిగా నిలుస్తోంది.

# డ్రీమ్ వ్యాలీ... అక్రమాల లోగిలి

## హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో హాట్ టాపిక్ అక్రమ దందా

## జీవో నెం.111 తొలగించకముందే ఆ భూముల్లో జోరుగా రియల్ వ్యాపారం

## ఇప్పటికే సంపన్న వర్గాల చేతుల్లో భూములు

### రైతులు తక్కువ... పెద్దలే ఎక్కువ...

జీవో రద్దు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం కేసీఆర్ ప్రకటించినప్పటి నుంచే ఆ ప్రాంతంపై పెద్దల కన్ను పడింది. అప్పటికే వందల ఎకరాల విస్తీర్ణంలో భూములను కలిగి ఉండగా... తాజా ప్రకటనతో ఆ భూముల విస్తీర్ణాన్ని మరింత పెంచుకునేలా చేసింది. జీవో నెం. 111ను బూచిగా చూపెట్టి, ఆ భూములను నయానో, బయానో వదులుకునేలా రైతులను రియల్ వ్యాపారులు సంసిద్ధం చేయడంతో... ఇప్పుడు వ్యవసాయం చేసే వారి కంటే రియల్ వ్యాపారులు, రాజకీయ నేతల చేతుల్లోనే అధికంగా ఉన్నాయి. వందల ఎకరాల్లో ఫాం హౌజ్‌లూ, రిజిస్ట్రేషన్ కానీ వేలాది ఓపెన్ ప్లాట్లు కనిపించే ఈ ప్రాంతం ఇప్పుడు రియల్ వ్యాపారానికి కేంద్రంగా నిలిచింది.

**విశాలభారతి, హైదరాబాద్ :**

హిమయత్ సాగర్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో... జీవో నెం. 111లో ఉన్న బాకారం గ్రామ పరిధిలోని సర్వే నెం. 78/8లో అజీజ్ నగర్ ప్రాంతానికి ఆనుకుని ఇమేజిన్ లగ్జరీ విల్లా ప్రాజెక్టు పేరిట డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ రియల్ వ్యాపారం మొదలుపెట్టింది. పేరుకు తగినట్లుగానే... ఊహకందని రీతిలో జీవో నెం. 111 పరిధిలో లగ్జరీయస్ విల్లాలను గుట్టుగా నిర్మిస్తున్నారు. ఒక్కో విల్లాను అర ఎకరం విస్తీర్ణంలో నిర్మిస్తూ ప్రకృతిని విధ్వంసం చేసి ఆ ప్రాంతాన్నీ కాంక్రీట్ జంగిల్‌గా మార్చేస్తున్నారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో నిర్మాణ పనులు వేగంగా జరుగుతుండగా... ఆ విలాసవంతమైన భవనాలను బడా నేతలు క్యూ కడుతున్నారట. మొత్తం 31 విల్లాల్లో 18కి పైగా విల్లాలకు పూర్తి స్థాయిలో పేమెంట్ జరిగినట్లుగా తెలిసింది. ఒక్కో విల్లాను రూ. 25 కోట్ల ప్రారంభ ధరకు విక్రయించగా, మార్కెట్‌లో ఆ విల్లాలను కొనేందుకు బడా బాబులు ఎగబడుతున్నారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన దాంట్లో బడా వ్యాపారులు, ఐఏఎస్‌లతోపాటు కీలకమైన రాజకీయ నేతలు కూడా ఉండటం విశేషం. అత్యంత ఖరీదైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచే ఈ ప్రాజెక్టులో కొనుగోలు చేసే లావాదేవీలన్నీ కూడా బ్లాక్ బేస్డ్‌గా జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

చారిత్రక నగరానికి తాగునీరు అందించిన జంట జలాశయాల పరిరక్షణకు, పరివాహక ప్రాంతంలో జీవవైవిధ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో 1996లో ఉమ్మడి రాష్ట్రంలోని అప్పటి ప్రభుత్వం జీవో నెం. 111ను తీసుకువచ్చింది. రంగారెడ్డి జిల్లా పరిధిలోని శంషాబాద్, మొయినాబాద్, షాబాద్, గండిపేట్, శంకర్ పల్లి, చేవేళ్ల మండలాల పరిధిలోని 84 గ్రామాల్లోని దాదాపు 1.32లక్షల ఎకరాల భూములను జీవో నెం. 111 పరిధిలోకి తీసుకు వస్తూ నోటిఫై చేశారు. ఈ జీవో ప్రకారం జంట జలాశయాల నుంచి సుమారు 10 చదరపు కిలోమీటర్ల పరిధిలో బఫర్ జోన్‌గా నిర్ధారించింది. ఆ భూముల పరిధిలో కేవలం వ్యవసాయ కార్యాకలాపాలు మాత్రమే చేపట్టాలని, వ్యవసాయేతర, పారిశ్రామిక కార్యాకలాపాలను పూర్తి స్థాయిలో నిలవరించేలా నిబంధనలు తీసుకు వచ్చింది. అదేవిధంగా 10 శాతం మేర నిర్మాణం ఉండాలని, మిగిలిన 90శాతం పచ్చదనాన్ని పెంపొందించాలని పేర్కొంది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఓవైపు నగర వ్యాప్తంగా రియల్ వ్యాపారం జోరుగా సాగుతుంటే... ఈ జీవో పరిధిలో మాత్రం ఇన్నాళ్లు వ్యవసాయ కార్యాకలాపాలకే పరిమితమైంది. దీంతో చుట్టూతా ఉన్న భూములమ్మి సొమ్ము చేసుకుంటున్న రైతులను చూసి ఆ ప్రాంతంలోని ఎంతోమంది భూయజమానులు ఉన్న భూములను అమ్ముకోలేక, అమ్మిన మార్కెట్ రేటును పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**అక్రమాల లోగిళి... డ్రీమ్ వ్యాలీ**

జీవో నెం. 111 పరిధిలోని వందల ఎకరాలను భూములను 1996లోనే డ్రీమ్ వ్యాలీ సంస్థ కొనుగోలు చేసింది. అప్పటి నుంచి ఆ ప్రాంతంలో రీసార్ట్ వ్యాపారం నిర్వహిస్తుంది. అయితే వీటికి కూడా హెచ్ఎండీఏ అనుమతులు లేవనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలను అతిక్రమించిన నిర్మించిన రీసార్టుతోనే లక్షల రూపాయల వ్యాపారం చేస్తుండగా... తాజాగా డ్రీమ్ వ్యాలీ ఇమేజిన్ లగ్జరీ విల్లాలతో కోట్లు కొల్లగొట్టేందుకు ఆ సంస్థ సర్వం సిద్ధం చేసుకుందట. బడా నేతలు, వ్యాపారులు, పారిశ్రామికవేత్తలే లక్ష్యంగా చేసుకుని, బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దల అండదండలతో దర్జాగానే విల్లాల నిర్మాణాలు మొదలుపెట్టారు.

**పరిసర ప్రాంతాలపై ఎఫెక్ట్...**


ప్రస్తుతం 84గ్రామాల పరిధిలోని భూములతో పోల్చితే... ఆ చుట్టూతా ఉన్న భూముల ధరలు ఆకాశాన్నంటేలా ఉన్నాయి. ఈ భూముల రేట్ల కంటే 1015 రేట్లు అధికంగా ఉన్నాయి. ఇప్పుడు జీవో ఎత్తివేయడంతో ఆ చుట్టు ఉన్న పరిసర ప్రాంతాల భూములపై తీవ్ర ప్రభావం పడనుంది. ఆ గ్రామాలను దాటి విస్తరించిన రియల్ వ్యాపార జోరుకు కళ్లెం పడే అవకాశం ఉందని రియల్ వ్యాపారులు చెబుతున్నారు. 84గ్రామాల పరిధిలోని భూములన్నీ రియల్ ఎస్టేట్ శరవేగంగా అభివృద్ధి చెందడటంతో... ఇప్పటికే పెరిగి ఉన్న ఆ భూములకు డిమాండ్ తగ్గే అవకాశం ఉంటుంది. అదే గనుక జరిగితే ఐటీ కారిడార్‌లోని వందలాది ఎకరాల భూములకు డిమాండ్ ఒక్కసారిగా పడిపోనుంది. కాస్తా దూరమే అయినా.... ఇప్పటివరకు ఉన్న ప్రధాన ప్రాంతాల కంటే... ఈ 84గ్రామాల పరిధిలో ఉన్న భూములను కొనుగోలు చేసేందుకు వ్యాపారులు మొగ్గుచూపితే.. రియల్ భూంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

**కాంగ్రెస్ సమాలోచనలు...**

అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్, కేసీఆర్ హయాంలో జరిగిన అక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇప్పటికే కాళేశ్వరం అక్రమాలు, విద్యుత్ అవకతవకలతోపాటుగా, రియల్ వ్యాపారాలకు లబ్ధి చేకూర్చేలా మారిన ఐటీ కారిడార్ మీదుగా ఎయిర్ పోర్టు ప్రాజెక్టును రద్దు చేసింది. దీంతోపాటు రాష్ట్ర ఖజనాకు కోట్లు కురిపించే అవుటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు విషయంలో జరిగిన అవకతవకలపై దృష్టి పెట్టిన నేపథ్యంలో... జీవో నెం. 111 జరిగిన అక్రమ, అవినీతి లావాదేవీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కదిలించగలిగితే..... ఇన్నాళ్లు జంట నగరాలకు తాగునీటి అవసరాలను తీర్చిన జంట జలాశయాలతోపాటు, జీవో నెం. 111 పరిధిలో ఉన్న 1.35 లక్షల ఎకరాల భూములకు పునర్జీవాన్ని తీసుకువచ్చినట్లే అవుతుందని పర్యావరణవేత్తలు భావిస్తున్నారు.

### కేసీఆర్ ప్రకటనతో.... మొదలైన రియల్ దందా

లక్షల ఎకరాల విస్తీర్ణంలో భూములు, 84 గ్రామాలు లక్షల కోట్లు విలువ చేసే భూ సంపదను సంపన్న వర్గాల్లో చేతిలో పెట్టేందుకు కేసీఆర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఓవైపు పర్యావరణవేత్తలు నెత్తినోరు బాదుకున్న పెడచెవిన పెడుతూ జంట జలాశయాలకు పరిరక్షణగా ఉన్న జీవో నెం. 111ను ఎత్తివేస్తున్నట్లుగా అప్పటి క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకున్నది. సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయం రియల్ దందాకు నిలయంగా మారింది. ఇన్నాళ్లు అమ్మబోతే అడవి... కొనబోతే కొరివిలా 84 గ్రామాల్లోని దాదాపు 1.32 లక్షల ఎకరాల భూములకు విముక్తి దొరికినట్లు అయ్యింది. ఇదే అదనుగా ప్రభుత్వంలోని కీలక నేతల అండదండలతో వందల ఎకరాలను చెరబట్టడం మొదలుపెట్టారు. అలా పర్యావరణాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రాజెక్టులలో డ్రీమ్ వ్యాలీ ఇమేజిన్ నిలుస్తోంది




### లాభాలెన్నో.. నష్టాలన్నీ


హైదరాబాద్ నగరంలో భూముల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి సంస్థలు, కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా కార్యాకలాపాలు కొనసాగించడంతో.. ముఖ్యంగా ఎయిర్ పోర్టు నుంచి ఐటీ కారిడార్ వరకు విస్తరించిన ఉన్న ప్రాంతాల్లోని భూములన్నీ హాట్ కేకుల్లా మారిపోయాయి. దీంతో గజం లక్ష మార్కుకు చేరిపోయాయి. అయితే ఈ జీవోను ఎత్తివేస్తున్నట్లుగా ప్రకటించడం ఇప్పటివరకు ఆ పరిధిలో ఆగిన రియల్ వ్యాపారానికి అడ్డు తొలగినట్లుగా అవుతుంది. ఆ చుట్టూతా ఉన్న మార్కెట్ ధరలతో 84గ్రామాల పరిధిలోని భూములు పోటీపడేందుకు అవకాశం వచ్చింది. ఇదీ కేవలం వ్యాపారులకే లబ్ధి చేకూర్చే విషయమే. ఇక వ్యవసాయ భూములలో వ్యవసాయేతర కార్యకలాపాలు విస్తరించనున్నాయి. దీంతో కన్జర్వేషన్ ప్రాంతం కాస్తా రానున్న రోజుల్లో మరో కాంక్రీట్ జంగిల్‌గా మారిపోనుంది. పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందనేది పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు. ఇక లాభ నష్టాలను బేరీజు వేసుకుంటే... భూములను కలిగి ఉన్న రైతులకు ప్రయోజనమే అయినప్పటికీ... ఇప్పటికీ వందల ఎకరాల్లో కొనుగోలు చేసిన ఎంతోమంది సంపన్నవర్గాల సంపద ఇకపై రాకెట్ వేగంతో పెరగనుంది. ఇక నష్టాల పరంగా జంట జలాశయాలకు రక్షణ కోల్పోవడంతో... విచ్చలవిడిగా నిర్మాణ కార్యకలాపాలు, అడ్డగోలుగా డ్రైనేజీ లింకులు, పారిశ్రామికీకరణతో జల వనరులు కాలుష్య కాసారాలుగా మారే ప్రమాదం ఏర్పడింది.

### వివాదాలకు కేంద్రబిందువు...

జీవో నెం. 111 తేనే తుట్ట లాంటిదని నిపుణులు చెబుతుంటారు. జీవో అమలులోకి వచ్చిన నాటి నుంచే ఆ భూములకు వివాదాలు చుట్టూ ముట్టాయి. ఇప్పటివరకు పూర్తి స్థాయిలో అనుమతులు ఉన్న నిర్మాణాలు వేళ్ల మీద లెక్కపెట్టేలా ఉండగా, లెక్కకు మించిన అనధికారిక నిర్మాణాలు, లే అవుట్లే కనిపిస్తుంటాయి. అయితే ఈ భూములను పరిరక్షించాలని, జంట జలాశయాలను కాపాడుకోవాలని, గ్లోబల్ సిటీకి లంగ్ స్పేస్ లాంటి ప్రాంతాన్ని విధ్వంసం కాకుండా ఉంచాలని ఎన్జీటీ, సుప్రీంకోర్టులో ఎన్నో కేసులపై వాదనలు జరరుగుతున్నాయి. ప్రభుత్వం తీసుకున్న జీవో నెం. 111 రద్దు నిర్ణయం సుప్రీంకోర్టును ధిక్కరించినట్లే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా ఎన్నో వివాదాలకు జీవో నెం. 111 పరిధిలో భూములు కేంద్ర బిందువుగా ఉన్నాయి.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
4
ఆదివారం,
18.02.2024
హైదరాబాద్



# వైసీపీ నేతలను తొక్కుకుంటా పోతాం

## సీఎం జగన్ ఒక సైకో

- రా కదలిరా సభలో చంద్రబాబు
- పోటెత్తిన పర్చూరు
- రాబోయే ఎన్నికల్లో విజయం మనదే

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** సీఎం జగన్ ఒక సైకో అని ఏపీను చెరబట్టి వ్యవస్థలను నాశనం చేశారని తెలుగు దేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. శనివారం నాడు ఇంకొల్లు బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. 'రా ..కదిలి రా' అన్న పిలుపుతో పర్చూరు పోటెత్తిందని చెప్పారు. ఒక వైపు తెలుగుదేశం.. మరో వైపు జనసైన్యం చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో గెలుపు మనదేనని అసలు అనుమానమే లేదని చెప్పారు. జగన్ రెడ్డి పర్చూరు పౌరుషం చూడాలని సవాల్ విసిరారు. జగన్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైందని ఇంకా 52 రోజులే మిగిలి ఉన్నాయని చెప్పారు. 52 రోజుల తర్వాత టీడీపీ జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని తెలిపారు. వైసీపీ నేతలు అడ్డం వస్తే తొక్కుకుంటా పోతాం.. ఆగేదే లేదని హెచ్చరించారు. వైసీపీను భూ స్థాపితం చేయడానికి సిద్ధమా అని కేడర్‌ను అడిగారు. రాముడికి కూడా కష్టాలు తప్ప లేదని అన్నారు. రాజకీయాలను జగన్ కలుషితం చేశారని.. అలాంటి వ్యక్తిని ఓడించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. నీ పని, నీ పార్టీ పని ఫినీష్.. ధైర్యం ఉంటే పరదాలు కట్టుకుని తిరగడం కాదు. స్వచ్ఛంధంగా వచ్చిన ప్రజలను చూడు. జగన్ నీకు ఇవే చివరి రోజులు. పర్చూరు సభను చూస్తే నీకు రాత్రులు నిద్ర రాదు. నీ డబ్బు సంచులు. నీ దౌర్జన్యాలు నీ అధికార దుర్వినియోగం అక్రమ కేసులు ఆపలేవు. ప్రజల్లో నీ పాలనపై కసి, తిరుగుబాటు కనిపిస్తోంది. పోలీసులు పారాహుషారుగా ఉండాలి. పోయే ప్రభుత్వాన్ని మోస్తే మునిగిపోయేది మీరే. చట్టాన్ని గౌరవించండి. ఖాకీ దుస్తులు వేసుకున్న మీరు మళ్లీ ప్రజల మన్ననలు పొందేందుకు పని చేయాలి. మేము మీటింగ్ పెడితే అడ్డుకుంటావా పిచ్చి జగన్ రెడ్డి. పర్చూరు మీటింగ్‌తో సైకో ప్యాంట్ తడిచిపోయింది. పర్చూరు సభ కోసం భూమి ఇచ్చిన కౌలు రైతు వెంకట నారాయణను అభినందిస్తున్నాం. ఒక బకాసురుడిని పర్చూరు పంపాడు. పులివెందుల నుంచే నీ పతనం మొదలవుతుంది. నా రాజకీయ అనుభవం ముందు జగన్ ఒక బచ్చా... జగన్ తండ్రే నాకు భయపడ్డాడు... అలాంటి బచ్చాకు నేను భయపడను. నన్ను పని చేయకుండా చేయడం నిన్ను పుట్టించిన వాడికి కూడా చేతకాదు. తండ్రిని అడ్డం పెట్టుకుని రూ. 43 వేల కోట్లను జగన్ దోచుకున్నాడని సీబీఐ, ఈడీ చెప్పింది. ఎంత దోచుకున్నా ఈ మనిషిలో మార్పు రాలేదు. ఊరూరు తిరిగాడు... మీకు ముద్దులు పెట్టాడు.. తల నిమిరాడు.. మీరు కరిగిపోయి ఓట్లు వేశారు. మిమ్ములను అడ్డుకుంటాడు కాళ్లు పట్టుకుంటాడు... ఆ తర్వాత మీ కాళ్లు లాగేస్తాడు. ల్యాండ్, శ్యాండ్, వైను, మైను ఏది దొరికినా వదిలి పెట్టడు ఈ బకాసురుడు. జగన్‌కు ఉదయం అల్పాహారం ఇసుక, మధ్యాహ్నం భోజనం మైన్స్, రాత్రికి జే బ్రాండ్ మద్యం కావాలి'' అని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

# ఏపీలో కూడా తెలంగాణ కాంగ్రెస్ ఫార్ములా..!

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**

- కేసీఆర్‌ని ఢీ కొట్టిన కర్ణాటక కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్ద రామయ్య, డికె శివకుమార్
- పార్టీ సీనియర్ నేతలను కట్టడి చేసిన రేవంత్ రెడ్డి
- జగన్ వదిలిన బాణాన్ని అయనవైపే తిప్పిన కాంగ్రెస్



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని కేసీఆర్ పదేళ్ళలో పూర్తిగా నిర్వీర్యం చేసినా శాసనసభ ఎన్నికలకు 34 నెలల ముందు హటాత్తుగా పుంజుకొని కేసీఆర్‌ని గద్దె దించి అధికారంలోకి వచ్చింది. రాజకీయ మేధావులు, ఎన్నికల వ్యూహ నిపుణులు కూడా ఇది చూసి ఆశ్చర్యపోయారంటే అతిశయోక్తి కాదు. ఆ ఎన్నికలలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పార్టీ సీనియర్ నేతలను కట్టడి చేసుకుంటూ, కేసీఆర్‌ని ఢీ కొంటుంటే, కర్ణాటక కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్ద రామయ్య, ఆ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ తరలివచ్చి ఆయనకు బాసటగా నిలిచారు. కాంగ్రెస్ అధిష్టానం కూడా రేవంత్ రెడ్డికి పూర్తి సహాయసహకారాలు అందిస్తూ చాలా తోడ్పడింది. వీటన్నిటికీ తోడు కేసీఆర్ వైఖరి పట్ల తెలంగాణ ప్రజలలో తీవ్ర అసంతృప్తి కూడా కాంగ్రెస్ విజయానికి ఎంతగానో తోడ్పడింది. ఇప్పుడు ఏపీ శాసనసభ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ ఇదే ఫార్ములాతో జగన్ ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తోంది. కేసీఆర్ పాలన, తెలంగాణ అభివృద్ధితో పోలిస్తే జగన్ ప్రభుత్వ పాలన చాలా నాసిరకంగా ఉందనే విషయం అందరికీ తెలుసు. ఏపీలో నెలకొన్న ఈ పరిస్థితులను నిశితంగా గమనిస్తున్న కాంగ్రెస్ అధిష్టానం మళ్ళీ కాంగ్రెస్ పుంజుకునేందుకు అనుకూల వాతావరణం ఏర్పడిందని బాగానే గుర్తించింది. జగన్మోహన్ రెడ్డి పక్కన పడేసిన బాణాన్ని ఆయనపైకి ప్రయోగించింది. ఆ బాణం కూడా ఏమాత్రం సంకోచించకుండా రివ్వున దూసుకువచ్చి వైసీపి నేతల గొంతులో చేపముల్లులా గుచ్చుకొని చాలా ఇబ్బంది పెడుతోంది. ఇటీవలే వైఎస్ షర్మిల హైదరాబాద్‌లో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఏపీ కాంగ్రెస్‌కు అండగా నిలబడతానని ఆయన ఇదివరకు ఆమెకు హామీ ఇచ్చారు. కనుక ఈ నెల 25వ తేదీన తిరుపతిలో ఆమె అధ్వర్యంలో నిర్వహించబోయే బహిరంగ సభలో తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు కూడా హాజరు కాబోతున్నట్లు తెలుస్తోంది. అంటే తెలంగాణలో కాంగ్రెస్ అమలుచేసి విజయం సాధించిన ఫార్ములాని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయబోతున్నారన్న మాట! తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని కేసీఆర్ ఎంతగా నిర్వీర్యం చేసినప్పటికీ ఆ పార్టీ నేతలు, క్యాడర్ చెక్కు చెదరలేదు. గత పదేళ్ళుగా కేసీఆర్‌తో పోరాడుతూనే ఉంది. కనుక అన్నీ కలిసిరావడంతో కేసీఆర్‌ని ఓడించి అధికారంలోకి రాగలిగింది. కానీ ఏపీలో వైసీపి, టిడిపి, జనసేనలు మూడూ చాలా బలంగా ఉండగా, గత పదేళ్ళుగా ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఉనికే లేదు. కనుక ఎన్నికలకు రెండుమూడు నెలల ముందు వైఎస్ షర్మిల, తెలంగాణ, కర్ణాటక కాంగ్రెస్ నేతలు వచ్చి ఎంత హడావుడి చేసినా గెలిచే అవకాశం ఉండదు. కానీ అందరూ కలిసి తప్పకుండా జగన్మోహన్ రెడ్డిని గద్దె దించగలరు.

# విశాఖ నుంచే పరిపాలన

## మరోసారి స్పష్టం చేసిన వైవీ సుబ్బారెడ్డి

- కోర్టులో చిన్న చిన్న అడ్డంకులు ఉన్నాయి
- రాజధాని చంద్రబాబు అడ్డుకుంటున్నారు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి విశాఖలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన అతిపెద్ద వైసీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిపాలన రాజధానిలో అతిపెద్ద జెండాను ఆవిష్కరించడం సంతోషం అని అన్నారు. మరోసారి విశాఖ నుంచే పరిపాలన జరుగుతుందని వైవీ స్పష్టం చేశారు. కోర్టులో చిన్న చిన్న అడ్డంకులు ఉండడం వలన పరిపాలన రాజధానిగా విశాఖ ఆలస్యమైందని తెలిపారు. కేసులు వేసి విశాఖను పరిపాలన రాజధానిగా అడ్డుకుంది చంద్రబాబేనని దుయ్యబట్టారు. ఇప్పటివరకు వైసీపీ ఏడు జాబితాల అభ్యర్థులను విడుదల చేసింది.. జనసేన, టీడీపీలకు అభ్యర్థులు దొరికే పరిస్థితి లేదని ఆరోపించారు. చంద్రబాబు ఒక్కొక్క పార్టీతో ఎన్నిసార్లు పొత్తులు పెట్టుకుంటారని విమర్శించారు. చంద్రబాబు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా ప్రజలు నమ్మరని సుబ్బారెడ్డి తెలిపారు. మరోవైపు రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ సిద్ధం పేరుతో సభలు నిర్వహిస్తోంది. రేపు రాప్తాడులో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభలో సీఎం జగన్ పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు.

## చంద్రబాబు తెచ్చిన చీర చూసి..

# హార్ట్ ఎటాక్ వచ్చింది

## నారా భువనేశ్వరి చెప్పిన ఆసక్తికర విషయాలు

- చంద్రబాబు తన సతీమణి కోసం ఎప్పుడైనా చీర తెచ్చారా?
- ధర్మవరం చేనేత కార్మికులతో సమావేశం



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏ పండక్కో, శుభకార్యానికో మొగుడు ఓ చీర కొనిస్తే.. భార్య చాలా సంతోషపడుతుంది. గాజులు కొనిచ్చినా మురిసిపోతుంది. నిత్యం ప్రజల మధ్య బిజీగా ఉండే టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కూడా తన సతీమణికి అలాంటి ఆనందాన్ని ఇచ్చారా..? అడక్క, అడక్క అడిగితే.. ఒక్కసారి చీర కొని తెచ్చారట. అది ఎంత ఘోరంగా ఉందో చెప్పారు నారా భువనేశ్వరి. ఆ చీరను చూడగానే తనకు హార్ట్ ఎటాక్ వచ్చినంత పనైందని అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో 'చేనేత మహిళలతో ముఖాముఖి' కార్యక్రమంలో పాల్గొన్నారు భువనేశ్వరి. చేనేత కార్మికులను ఆప్యాయంగా పలకరించి, మగ్గంపై వాళ్లు చీరలు నేస్తున్న విధానాన్ని పరిశీలించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు భువనేశ్వరి. తన భర్త చంద్రబాబు నాయుడిని ఒక్కసారి ఎప్పుడో చీర ఎందుకు తీసుకురారని అడిగానని భువనేశ్వరి తెలిపారు. 'మిగతా మొగుళ్లు చీర తెస్తారు. మీరు ఒక్క చీర కూడా తీసుకురారు అని ఆయణ్ని అడిగాను. అది గుర్తుంచుకొని ఒకసారి చీర తెచ్చారు. ఇది జరిగి ఎన్ని సంవత్సరాలయ్యిందో నాకైతే గుర్తు లేదు గానీ, ఆ చీర చూడగానే నాకు హార్ట్ ఎటాక్ వచ్చింది. అంత ఘోరంగా ఉంది. ఎందుకంటే ఆ కలర్లు, అయన్నీ చూసి. ఇది జరిగి 30 ఏళ్లు అయుంటుంది' అని భువనేశ్వరి చెప్పారు. ఏదేమైనా తన భర్త తనకు చీర కొని తెచ్చారని సంతోషించానని నారా భువనేశ్వరి తెలిపారు. 'నా మొగుడు నాకొక చీర తెచ్చాడని, బీరువాలో పెట్టి జాగ్రత్తగా దాచుకున్నాను. ఆయన ప్రేమతో తెచ్చారు గనుక' అని భువనేశ్వరి చెప్పుకొచ్చారు. ఆమె ఈ మాటలు చెప్తుండగా సభలో నవ్వులు విరబూశాయి. వేదికపై భువనేశ్వరితో పాటు ఉన్న మాజీ మంత్రి పరిటాల సునీత, ఇతర టీడీపీ మహిళా నేతలు సైతం పెద్దగా నవ్వుకున్నారు.



# శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్

## ఈ నెల 19న స్వామివారి ఆర్జిత సేవా టికెట్లు విడుదల

- ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం బుకింగ్
- వరుసగా సెలివులు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకన్న దర్శనం కోసం తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రమే కాదు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారు. వరస సెలవులు వస్తే తిరుమల కొండ భక్త సంద్రంగా మారుతుంది. ఇక విద్యార్థుల పరీక్షలు ముగిసి వేసవి సెలవులు వస్తే చాలు నారాయణుడి దర్శనానికి వెళ్ళడానికి ఆసక్తిని చూపిస్తారు. ఈ నేపథ్యంలో మే నెల కు సంబంధించిన తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు ఈ నెల 19వ తేదీన విడుదల చేయనుంది. ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో రిలీజ్ చేయనున్నట్లు టీటీడీ ప్రకటించింది. అంతేకాదు వివిధ ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం 19వ తేదీ నుంచి 21వ తేదీ ఉదయం 10 గంటల అంటే రెండు రోజుల పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ సేవల కోసం నమోదు చేసుకున్నవారు లక్కీ డీప్ టికెట్ల మంజూరుని మధ్యాహ్నం 12 గంటలకు ప్రకటించనున్నారు. లక్కీ డిప్ లో టికెట్లు పొందిన భక్తులు తగిన డబ్బులు చెల్లించి ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం10 గంటలకు శ్రీవారి ఆర్జిత సేవల కోసం అంటే.. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు.

# లోకేష్ కుర్చీ మడతపెట్టేస్తాం

## మంత్రి గుడివాడ అమర్నాథ్

- జగన్ దెబ్బకు లోకేష్ నాలుక, చంద్రబాబు కుర్చీ ఎప్పుడో మడతపడింది
- నాలుక మడత తీస్తే కనీసం పదాలైన సరిగ్గా పలుకుతావు



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నిన్న విజయనగరం నెల్లిమర్ల శంఖారావం సభలో మాట్లాడుతూ.. 'నువ్వు చొక్కాలు మడత పెట్టి మా మీదకు వస్తే.. మేము నీ కుర్చీ మడత పెట్టి, నీకు సీటు లేకుండా చేస్తాం' అని అన్నారు. వేదికపై లోకేశ్ స్వయంగా కుర్చీని మడతపెట్టి చూపించాడు. ఈ క్రమంలో వైసీపీ నేతలు కౌంటర్లు ఇస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ.. జగన్ దెబ్బకు లోకేష్ నాలుక, చంద్రబాబు కుర్చీ ఎప్పుడో మడత పడిపోయాయని విమర్శించారు. నీ కుర్చీని 2019లో మేం మడత బెడితే.. ఇప్పుడు నీ కుర్చీని నువ్వే మడత బెట్టుకుంటామని నువ్వే సంకేతాలు ఇచ్చావని తెలిపారు. లోకేష్ నాలుక మడత తీస్తే కనీసం పదాలైన సరిగ్గా పలుకుతాడు.. లోకేష్ ను మరోసారి మడత పెట్టేస్తామని వ్యాఖ్యలు చేశారు. అయితే.. ఎర్రపుస్తకంతో పెద్ద పని, అవసరం ఉండదు దానిని ఎక్కడ మడత పెట్టి పెట్టుకుంటావో నీ ఇష్టం అని దుయ్యబట్టారు. నువ్వు ఎంత సీరియస్ నెస్ క్రియేట్ చేసినా.. నీ కామెడీ ఫేస్ అందుకు సూట్ అవ్వదని లోకేశ్ పై తీవ్ర విమర్శలు చేశారు. మరోవైపు వైసీపీ ముఖ్య నేత వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. అసలు కుర్చీనే లేనప్పుడు టీడీపీ నేతలు ఎలా మడతేస్తారని విమర్శించారు. మాకు షర్ట్స్ ఉన్నాయ్ కాబట్టి మడత వేసే అవకాశం ఉంటుందన్నారు. "విధ్వంసం" పుస్తకం రాసిన వాళ్ళు, ఆవిష్కరించిన వాళ్ళను చూస్తేనే దాని వెనుక విద్వేషం అర్థం అవుతోందని వైవీ సుబ్బారెడ్డి దుయ్యబట్టారు. మరోవైపు.. 40 ఇయర్స్ ఇండస్ట్రీ టీడీపీకి రాజ్య సభలో ఒక్క సీట్ కూడా లేకుండా పోయిందని అన్నారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో అసెంబ్లీలో కూడా ఇదే పరిస్థితి రావొచ్చని తెలిపారు.




# వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలకు లాస్ట్ ఛాన్స్

- వైసీపీ రెబల్ ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు
- ఈ నెల 19న విచారణకు రావాలని నోటీసులు
- రోజే తుది విచారణ అని తేల్చి చెప్పారు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వైఎస్సార్‌సీపీ రెబల్ ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం మరోసారి నోటీసులు పంపారు. నలుగురు ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చేందుకు అసెంబ్లీ స్పీకర్ ఇంకో అవకాశం ఇచ్చారు. అనర్హత పిటిషన్ విచారణలో భాగంగా ఈ నెల 19న విచారణకు హాజరుకావాలని ఆయన నోటీసులు జారీ చేశారు. నోటీసుల్లో ఇదే తుది విచారణగా పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నుంచి వెళ్లి టీడీపీకి మద్దతు తెలిపిన ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవీలకు ఇప్పటికే మూడుసార్లు విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇచ్చారు. సాంకేతిక, వ్యక్తిగత కారణాలతో విచారణకు హాజరుకాలేదు. దీంతో ఈ నెల 19వ తేదీన విచారణకు హాజరుకావాల్సిందేనని స్పీకర్ కార్యాలయం నోటీసులు జారీ చేసింది. అసెంబ్లీ స్పీకర్ కార్యాలయంలో 19వ తేదీన మధ్యాహ్నం విచారణ ఉంటుందని.. హాజరు కాకపోతే ఇప్పటిదాకా జరిగిన విచారణ ఆధారంగా నిర్ణయం ఉంటుందని నోటీసుల్లో స్పష్టం చేశారు. అనర్హత పిటిషన్ వేసిన ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు సమక్షంలోనే విచారణ జరగాలి గనుక ఆయనకు కూడా నోటీసులు జారీ చేసింది స్పీకర్ కార్యాలయం. ఇటు వైఎస్సార్‌సీపీ రెబల్ ఎమ్మెల్సీలు సి రామచంద్రయ్య, వంశీకృష్ణ లకు శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ నోటీసులు జారీ చేశారు. దీంతో విచారణకు హాజరయ్యే విషయంపై వీళ్లంతా నిపుణుల సలహాలు తీసుకుంటున్నట్లు సమాచారం.మరోవైపు టీడీపీ రెబల్ ఎమ్మెల్యేల విషయంలోనూ విచారణాంతరం నిర్ణయం ప్రకటించాల్సి ఉంటుంది. రాజ్యసభ ఎన్నికల వేళ.. రెబల్ ఎమ్మెల్యేల వ్యవహారం ఆసక్తికరంగా మారింది.

# వైసీపీ ఏడో జాబితా విడుదల

- 69 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రకటన
- ప్రకాశం జిల్లాలో సీనియర్ నేతలకు షాక్
- కందుకూరు ఇంఛార్జిగా అరవింద యాదవ్





**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** వైఎస్సార్సీపీ అధిష్ఠానం.. విడతల వారీగా నియోజకవర్గాల ఇన్ చార్జిలను ప్రకటిస్తూ వస్తోంది. ఇప్పటికే 6 జాబితాలను ప్రకటించిన అధిష్ఠానం.. తాజాగా ఏడవ జాబితాను రిలీజ్ చేసింది. ప్రకాశం జిల్లా పర్చూరు ఇంచార్జిగా యడం బాలాజీని ప్రకటించింది. కందుకూరు ఇంచార్జిగా కటరీ అరవింద యాదవ్ ను ప్రకటించారు. ఇప్పటివరకు విడుదల చేసిన జాబితాలలో.. 69 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు , 16 మంది ఎంపీ అభ్యర్థుల పేర్లు ఉన్నాయి. అందులో 33 మంది సిట్టింగులకు మొండి చెయ్యి చూపించారు. తాజాగా విడుదల చేసిన ఏడో జాబితాలో.. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మరో ఇద్దరు సీనియర్ నేతలకు జగన్ షాకిచ్చారు. కందుకూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి, పరుచూరు నియోజకవర్గ వైసీపీ ఇన్ చార్జి బాధ్యతల నుంచి తప్పించి, ఆమంచి కృష్ణమోన్ కు టికెట్లు నిరాకరించారు. తొలి నుంచీ ఇదే అనుకుంటున్నప్పటికీ.. శుక్రవారం రాత్రి పార్టీ అధిష్ఠానం అధికారికంగా ప్రకటిచింది. ఇద్దరి పేర్లతో ఏడవ లిస్ట్ ను విడుదల చేయగా.. కందుకూరులో తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన పెంచలయ్య కుమార్తె అరవింద యాదవ్ ను ఇన్ చార్జిగా నియమించారు. పరచూరు బాధ్యతల నుంచి ఆమంచిని తప్పించి.. చీరాలకు చెందిన యడం బాలాజీని ఇన్ చార్జిగా నియమించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో చీరాల వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన బాలాజీకి.. 2019లో పార్టీ టికెట్ అవ్వకపోవడంతో టీడీపీలో చేరారు. ఇప్పుడు అమెరికాలో ఉంటున్న ఆయనను సీఎం జగన్.. పిలిపించుకుని మరీ వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం గమనార్హం. ఆ వెంటనే పర్చూరు బాధ్యతలను అప్పగించారు. తనను పక్కనపెట్టి మరీ.. యడం బాలాజీకి బాధ్యతలు అప్పజెప్పడంతో.. ఆమంచి అధిష్ఠానంపై గుర్రుగా ఉన్నారు. ఇప్పటికిప్పుడు ఆమంచిని పక్కన పెట్టడంపై వైసీపీలో ఉన్న నేతలే పెదవి విరుస్తున్నారు.

# ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం సీఎం జగన్

## విశాఖలో శంఖారావం సభ

- సీఎం జగన్ పై తీవ్ర విమర్శలు చేసిన లోకేష్
- రాజధాని పేరుతో ముడుముక్కలాట



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం సీఎం జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ అన్నారు. శనివారం నాడు విశాఖ పెందుర్తి నియోజకవర్గం, పురుషోత్తపురంలో, శంఖారావం సభ నిర్వహించారు. ఈ సభల్లో నారా లోకేష్ ప్రసంగించారు. ఏపీకి రాజధాని పేరుతో జగన్ మూడు ముక్కలాటలాడారని మండిపడ్డారు. విశాఖ రాజధాని అంటూ వేల కోట్ల భూములు కొట్టేశారని ఆరోపించారు. ఉత్తరాంధ్రాను మూడు కుటుంబాలు అవినీతిమయంగా చేశారని.. వాటిలో ఒకటి మంత్రి బొత్స సత్యనారాయణ. రెండు విజయసాయిరెడ్డి, మూడు వైవీ సుబ్బారెడ్డి కుటుంబాలని చెప్పారు.. వీళ్లంతా ఎక్కడ భూములు దొరికినా, గనులు దొరికినా దోచేస్తారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేయలేదని ధ్వజమెత్తారు. విశాఖలో ఉన్న భూములను సైతం కబ్జా చేస్తున్నారని చెప్పారు. షుగర్ ఫ్యాక్టరీలను తిరిగి తెరిపిస్తానన్నాడని.. ఇంతవరకు ఈ పని కూడా జగన్ చేయలేదని చెప్పారు. యువతకు ఐటీ ఉద్యోగాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చాడని.. ఏపీలో ఉన్న పరిశ్రమలు కూడా పోయే పరిస్థితికి తీసుకొచ్చాడని ధ్వజమెత్తారు. రుషికొండలో రూ. 500 కోట్లతో ఒక ప్యాలెస్ కట్టుకున్నారని చెప్పారు. వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి, ఆయన తనయుడు కలిసి బాక్సైట్, లాటరైట్ దోచేస్తున్నారని.. అలాగే యూజీసీ సొమ్మును సైతం వాడేశారని నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**సూర్యాపేట, విశాలభారతి:**

మండల పరిధిలోని సోలిపేట గ్రామంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ 70 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శనివారం పార్టీ గ్రామశాఖ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తడకళ్ళ శ్రీరంగం,కందుల కుశలవరెడ్డి లు కేక్ కటింగ్ చేశారు. అనంతరం గ్రామశాఖ యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో యూత్ సలహాదారులు నర్ర పరమేష్, అధ్యక్షులు సాంబారు చంద్రశేఖర్ లు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి సంగతి అటుంచి, బతుకుదెరువు కరువై ఆగమైన పల్లెలకు స్వరాష్ట్రంతో కేసీఆర్ జీవం పోశారన్నారు. కార్యక్రమంలో పోతరాజు సైదులు, ఈదుల మధుసూదన్, పోతరాజు వెంకన్న,ఈదుల సైదులు, పావురాల నాగేశ్వర్, గొట్టిపర్తి చంద్రమౌళి,బాదిని వీరయ్య, జానయ్య,శ్రవణ్ కుమార్,ప్రవీణ్,శ్రీకాంత్,నవీన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్, విశాలభారతి:**

మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథసారథి, ప్రత్యేక తెలంగాణ రూపు శిల్పి బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి 70వ పుట్టినరోజు సందర్భంగా మున్సిపాలిటీ లొని తమ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం చౌటుప్పల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి , సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ యాట యోగానందం మెట్టు మహేశ్వర్ రెడ్డి, అల్మాస్ పేట కృష్ణ, సహాయ కార్యదర్శి దొడ్డి మల్లేష్, సోమిరెడ్డి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సైని కలిసిన నాయకులు

**నూతనకల్, విశాలభారతి:**

మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జూకూరి సైదులు ను మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం సత్యనారాయణ, లింగాల రామచంద్రయ్య, లింగాల వెంకన్న,పసుల వెంకన్న,నారగాని యాకస్వామి,పసుల రవి యాదవ్,లింగాల గోపి, అనంతుల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ కర్మ యోజనను వినియోగించుకోవాలి

## ఎంపిటిసి మీసాల ఉపేందర్

**పాలకీడు, విశాలభారతి:**

కేంద్ర ప్రభుత్వం వృత్తి ఆధారిత వారి కోసం ప్రవేశ పెట్టిన విశ్వ కర్మ యోజన పథకం ను వినియోగించుకొని జీవనోపాధి పొందాలని ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ కోరారు. శనివారం నాడు పాలకవీడు, నాగిరెడ్డి గూడెం లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభ ల్లో పాల్గొని మాట్లాడారు. విశ్వకర్మ కార్యక్రమం సెప్టెంబర్ 17న ప్రారంభించారని,ఈ పథకం ద్వారా వడ్రంగులు, పడవల తయారీదారులు, ఆయుధ కవచ తయారీదారులు, కమ్మరులు, సుత్తి, ఇంకా పరికరాల తయారీదారులు ఆధార్ కార్డు,ఆధార్ కార్డు కి లింక్ అయిన మొబైల్ నెంబర్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ,బ్యాంకు అకౌంట్, రేషన్ కార్డు ,లతోఆన్లైన్ సెంటర్స్,మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి 5 రోజుల ట్రైనింగ్ తోపాటు కులవృత్తి కిట్ కోసం రూ 15,000 ఇస్తారని,



5% వడ్డీ రేటుతో లక్ష రూపాయలు బ్యాంక్ రుణం ఇవ్వడం జరుగుతుంది అని,18 నెలల్లో రుణం చెల్లించాక 2లక్షలు రుణం మంజూరు చేస్తారని ఈ అవకాశాన్ని కుల వృత్తి దారులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరెడ్డి జితేందర్రెడ్డి, బిక్షం,లాజర్,ప్రవీణ్,లక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శులు జ్యోతి,అనూష, ఫీల్డ్ అసిస్టెంట్లు సైదులు,కోటయ్య,మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.





## చిట్యాలలో...

మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పిలుపుమేరకు తెలంగాణ బిఆర్ఎస్ జిల్లా నాయకుడు మలిదశ ఉద్యమ నేత పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ సిఎం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ పుట్టినరోజు సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉద్యమ సీనియర్ నాయకులు గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య గౌడ్ లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో పల్లపు బుద్ధుడు రూపని యాదయ్య తో కలిసి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేసి మన ప్రాంత అభివృద్ధికై కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోపగోని నరసింహ గౌడ్, యువజన నాయకులు బొలుగూరి సైదులు, బోయ స్వామి, మాధగోని రామకృష్ణన్ నరేష్, రాచమల్ల నరేష్ చిక్కుడు సందీప్, రూపాని నరసింహ, నగేష్, వెంకన్న, శ్రీను, మల్లేష్, దిలీప్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## గరిడేపల్లిలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

**గరిడేపల్లి, విశాలభారతి:**

గ్రామంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు గరిడేపల్లి ఎంపీటీసీ కడియం స్వప్న వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని జరిపి అరటి పండ్లను పంచారు. అనంతరం ఎంపీటీసీ స్వప్న వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుడు వారిని చల్లగా చూడాలని అన్నారు. తెలంగాణ కోసం కెసిఆర్ చేసిన సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, గరిడేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రధాని సైదులు, మాజీ మండల అధ్యక్షులు అరవింద్ రెడ్డి, గరిడేపల్లి మాజీ సర్పంచ్ త్రిపురం సీతారాం రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, మాజీ ఎంపీటీసీ వీరయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సైదాబీ రాజ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ డివిజన్ హుడా కాలనీ లోని మిద్దెల మల్లారెడ్డి నివాసం వద్ద కెసిఆర్ చిత్రపటం ఏర్పాటు చేసి కేకు కోసి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా త్వరలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసి గెలిపించుకొని కెసిఆర్ కు కానుకగా ఇద్దామని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిఆర్ఎస్ జి.మనోహర్ గౌడ్,పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

# జాతరకి వెళ్ళేవాళ్ళు సమాచారం ఇవ్వండి

## ఎస్సైలు వెంకటేశ్వర్లు, సాయిబాబు

**భీమదేవరపల్లి, విశాల భారతి:**

రాష్ట్రవ్యాప్తంగా సమ్మక్క సారలమ్మ వన దేవతల జాతర సందడి మొదలైంది. మండలంలోని వంగర,ముల్కనూర్ స్టేషన్ పరిధిలో ని ప్రజలు మొక్కులు చెల్లించేందుకు మేడారం జాతరకు వెళ్తున్న భక్తులు పక్క ఇంటి వారికైనా లేదా స్థానిక పోలీస్ స్టేషన్ ముల్కనూర్, వంగర స్టేషన్ లలో సమాచారం ఇవ్వాలని సూచించారు. లేకుంటే దొంగలు పడి ఉన్నదంతా ఊడ్చుకొని వెళ్తారు జాగ్రత్త అని పోలీస్ అధికారులు హెచ్చరించారు. మండల పరిధిలోని గ్రామపంచాయతీ తమ తమ గ్రామాల్లో దండోరా వేయించాలని కార్యదర్శులకు శనివారం ఓ ప్రకటన ద్వారా సూచించారు. జాతర సందర్భంగా గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరించినట్లయితే వెంటనే 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## అడ్డగూడూరులో

మండల కేంద్రంలో తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలలో కేకును కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసిన మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ ఆయనతో సింగిల్ విండో చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు,మాజీ యంపిటీసి ,పూలపెల్లి జనార్దన్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరి మండల కో ఆప్షన్ మెంబర్ మాధాను ఆంథోనీ,బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు, బాలెంల బాబు మహాజన్, బిఆర్ఎస్వి తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్ , బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్, విశాలభారతి:**

మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథసారథి, ప్రత్యేక తెలంగాణ రూపు శిల్పి బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ పుట్టినరోజు సందర్భంగా మున్సిపాలిటీ లొని తమ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం చౌటుప్పల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి , సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ యాట యోగానందం మెట్టు మహేశ్వర్ రెడ్డి, అల్మాస్ పేట కృష్ణ,సహాయ కార్యదర్శి దొడ్డి మల్లేష్, సోమిరెడ్డి జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్లు ఎండి బాబాషరీఫ్ బొడిగ బాలకృష్ణ తాడూరి పరమేష్ సీనియర్ నాయకులు సుర్వి మల్లేశం గౌడ్ దొడ్డి దొడ్డి శ్రీశైలం కానుగు శేఖర్ గంగాదేవి రమేష్ బాబుశివమరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు



**నాచారం,విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత, కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టిన రోజు సందర్భంగా మల్లాపూర్ డివిజన్ పరిధిలో, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేసిఆర్ పుట్టిన రోజు వేడుకలను డివిజన్ ప్రజలు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి, అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

## ఎంపీడీఓ రాజేశ్వర్

**మందమర్రి, విశాల భారతి:**

మందమర్రి మండల వ్యాప్తంగా ఉన్న నర్సరీల్లో రానున్న వేసవిలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని మండల ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. శనివారం మండలంలోని చిర్రకుంట, ఆదిల్ పేట గ్రామపంచాయతీలలోని నర్సరీలోని మొక్కలను వాటి సంరక్షణకు చేపట్టిన చర్యలను ఆయన పరిశీలించి, రానున్న వర్షాకాలంలో హరిహారంలో మొక్కలు నాటే కార్యక్రమానికి సరిపడా మొక్కలు సిద్ధం చేయాలని, నర్సరీలలో మొక్కలను సంరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నర్సరీ నిర్వాహకులకు పలు సూచనలను అందజేశారు. అనంతరం మండల గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం ఎండలు ముదురుతున్నందున ముందుగా పనికి రావాలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు. అనంతరం నూతనంగా మండల ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ రాజేశ్వర్ ఆదిల్ పేట గ్రామంలోని మండల ఎంపిపి గుర్రం మంగ స్వగృహంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపిపి గుర్రం మంగ శ్రీనివాస్ గౌడ్ దంపతులు ఎంపిడిఓ రాజేశ్వర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిఓ బి బీరయ్య, ఈజిఎస్ ఏపిఓ రజియా, టిఏ లు, ఎఫ్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ వాటర్ పైప్.. ప్రైవేటు వ్యక్తికి

**తొర్రూరు, విశాలభారతి:**

డివిజన్ కేంద్రంలోని స్థానిక పాలకేంద్రం సమీపంలో గల వైన్స్ ముందు సైడ్ డ్రైనేజీ మురికి నీరు పోయేందుకు మిషన్ భగీరథకు సంబంధించిన వాటర్ పైపును ఉపయోగించడం జరిగింది.ఇట్టి పైపును ఓ ప్రైవేటు వ్యక్తి తన ఇంటిలో ఏర్పాటు చేసిన వైన్స్ ముందు మందు వినియోగదారులు రాకపోకల కోసం జెసిపితో వాటర్ పైపును మురికి కాలువలో ఏర్పాటు చేస్తుండగా స్థానిక పత్రిక రిపోర్టర్స్ ఆవ్యక్తిని వివరణ కోరగా మిషన్ భగీరథ ఏఈ నాకు దగ్గరి స్నేహితుడు నేను అడగగానే వాటర్ పైప్ ఇచ్చాడని మీకు కూడా కావాలంటే ఇలాంటి పైపులను నేను అడిగి ఇస్తాను మరియు నాయొక్క వెహికల్ లో తమరికి కావలసిన పైపుల్ని వేసి పంపిస్తానని అనడం జరిగింది. మిషన్ భగీరథ ఏఈ వాటర్ పైపులను తన దగ్గరి బంధువులకు మరియు స్నేహితులకు ఇష్టానుసారంగా పైపులను ఇస్తూ పబ్బం గడుపుకోవడం జరుగుతుందని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు.






# విద్యా సామగ్రీ పంపిణీ

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండల కేంద్రానికి చెందిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు సేవలాల్ విద్యార్థి సేన తరపున పరీక్ష ప్యాడ్ లు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి అనిల్ చౌహాన్ మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి మండలం రాంజీ నాయక్ తండాలో భీమా నాయక్ ధర్మిని భాయి దంపతులకు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి భారతదేశంలోని గిరిజనుల చేత భగవద్ ఈ స్వరూపుడిగా అవతార పురుషుడిగా సామాజిక క్రాంతి వీరుడు గా పూజించబడుతున్న బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి జన్మదినోత్సవాన్ని గత 23 సంవత్సరాలుగా యావత్ భారతదేశంలోనే గాక ప్రపంచ నలుమూలల నుండి వేలాది భక్తులు పవిత్ర పుణ్యక్షేత్రమైన సేవాఘడ్ ను దర్శించి పునీతులవుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా నాయకులు గుగులోతు శ్రీనివాస్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుకన్య,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# భవనం ప్రారంభోత్సవం

## నిర్మాణ దాత వంగాల వేణు గోపాల్ రెడ్డి




**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలం సింగరాజు పల్లి గ్రామంలో ఉదయం 11.00 గం. కు సింగరాజుపల్లి ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం మరియు సైన్స్ లాబరేటరీ నూతన భవన ప్రారంభోత్సవం జరిగింది. సింగరాజుపల్లి గ్రామానికి చెందిన దాతగా నిలిచిన వంగాల వేణు గోపాల్ రెడ్డి విద్యార్థుల కొరకు ఈ భవనాన్ని నిర్మాణం చేయించి దాతగా నిలిచినారు. కాకతీయ యూనివర్సిటీ ఫార్మర్ విసి వంగాల గోపాల్ రెడ్డి గ్రంథాలయ భవన ప్రారంభోత్సవము చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారు ఎందరో గొప్ప స్థాయికి ఎదిగి ఈ సమాజానికి ఉపయోగపడ్డారని, ఇక్కడున్న వాళ్ళందరం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నామని, విద్య మనిషి విలువను పెంచుతుందని, ఈ చిన్నారులలో రేపటి గొప్ప వ్యక్తులు ఉంటారని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఘంటా రమేశ్ సైన్స్ లాబరేటరీ భవన ప్రారంభోత్సవం చేసి మాట్లాడుతూ వేణు గోపాల్ రెడ్డి ఒక ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు డబ్బు వెచ్చించడం చాలా అభినందనీయమని, తన దగ్గరి స్నేహితుడైన వేణు గోపాల్ రెడ్డిది దాతృత్వ స్వభావమని, ఉపాధ్యాయుల అంకిత భావం, వనరులను ఉపయోగించి చేసే బోధన పిల్లల మంచి భవిష్యత్తుకు దోహదపడుతుందని అన్నారు. దాతకు, అతిథులకు పాఠశాల తరపున గౌరవ సత్కారం చేసారు. కార్యక్రమంలో, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సంతోష్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ దయాకర్ రెడ్డి, వరంగల్ డెఫోడిల్స్ స్కూల్ యజమాని మనోహర్ రావు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు వి. దివాకర్ రెడ్డి, వైస్ ఎంపిపి కత్తుల విజయ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ కొండా బుచ్చి రెడ్డి, చిన్న మల్లా రెడ్డి, కొంగరి రాములు, ఎల్లప్ప, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పాఠశాలలో సుపరిపాలన దినోత్సవం

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని తంగేడుపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి భార్గవి గారి అధ్యక్షతన స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో హెచ్ఎంగా సాయి సంజన పదవ తరగతి డిఇవో గా లావణ్య పదవ తరగతి కలెక్టర్గా అనూష పదవ తరగతి జడ్పీ చైర్మన్గా వర్షిని పదవ తరగతి జేసీగా ఏ శ్రీజ పదవ తరగతి మున్సిపల్ చైర్మన్గా ఏ లహరి పదవ తరగతి వ్యవహరించారు వారందరిలో ప్రగతి కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం నుండే విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఉన్నత శిఖరాలకు చేరడానికి ఇప్పటినుండి ప్రణాళికలు చేయాలని కోరారు. ఈరోజు వ్యవహరించిన విద్యార్థిని విద్యార్థులు వారి నిజ జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ విద్యా సంవత్సరంలో మన ఎస్ఎస్సి విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో 10/10 జిపిఏ సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ గా సిరిసిల్ల రాజయ్య

- సిఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
- ఎస్సీ సెల్ జనగామ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరామ్

**దేవరుప్పుల, విశాలభారతి:**



రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా నియమితులైన మా మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి,తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేక ధన్యవాదాలని,ఎస్సీ సామాజిక వర్గానికి చెందినటువంటి సిరిసిల్ల రాజయ్యకు ఇంతటి గొప్పఅవకాశం కల్పించడం ఆనందదాయకమైన విషయమని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి పదవి ఇస్తా అని మాట తప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె కూల్చేంతవరకు ఎస్సీ సామాజిక వర్గ కాంగ్రెస్ పార్టీ వెంటే ఉందని,వారి సేవలను గుర్తించి సిరిసిల్ల రాజయ్యకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి గారికి,మంత్రివర్గానికి ఎస్సీ సెల్ జనగామ జిల్లాపక్షాన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

# టెండర్ ప్రక్రియ వాయిదా

## జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

**భద్రాచలం, విశాలభారతి:**



చర్ల మండలంలో మొబైల్ హాస్పిటల్ కు వైద్య పరికరములు సరఫరా చేయుటకు ఆసక్తి , అనుభవం కలిగిన సంస్థల నుండి దరఖాస్తులు స్వీకరణకు సంబంధించిన టెండర్ ప్రక్రియ అనివార్య కారణాల వలన వాయిదా వేయడం జరిగిందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి చర్ల మండలంలోని మొబైల్ ఆస్పటల్ కు వైద్య పరికరాలు సరఫరా చేయడానికి మరల తేదీని ప్రకటిస్తామని,కావున దరఖాస్తుదారులు ఇట్టి విషయాన్ని గమనించి మరల తేదీ ప్రకటించిన తరువాత దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

# సమావేశమైన ఆలయ కమిటీ



**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సుర్కంటి మహేందర్ రెడ్డి గారి అధ్యక్షతన ఆలయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు విచ్చేసి తధానంతరం వారు మాట్లాడుతూ 17/3/2024ఆదివారం రోజు నుండి 19/3/2024 మంగళవారం రోజు వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. తదనంతరం దేవాలయ ఆవరణ ప్రాంగణంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గారి చేతుల మీదుగా పత్రిక ఆవిష్కరించడం జరిగిందని ఆలయ ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్ ఒక ప్రకటనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి .బడుగు మాణిక్యం. సుర్వి అంజయ్య గౌడ్. గిర్కాటి నిరంజన్ గౌడ్.పాలడుగు వెంకటేశం. ఢిల్లీ మాధవరెడ్డి. ముత్యాల భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ తోనే సమాజ ప్రగతి



**మరిపెడ, విశాలభారతి:**

భౌతిక రసాయన శాస్త్ర మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరంల సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలను శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో నిర్వహించారు. మరిపెడ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నందిగామ జనార్ధనా చారి ప్రశ్న పత్రాల లింకును విడుదల చేసి ఆన్లైన్ పద్ధతిలో పోటీలను ప్రారంభించినారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సైన్స్ తోనే సమాజ ప్రగతి జరుగుతుందని ప్రతి ఒక్క విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రశ్నించే , పరిశోధించే తత్వాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండెపుడి విద్యార్థులు బోడపట్ల మనోహర్, పెదబోయిన చందనలు మొదటి , రెండు స్థానాలలో నిలిచినారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు మధు, కేదారి, రాజు, మొగిలి ,ప్రకాష్, స్వప్న, శౌరి , జహెదా బేగంలు పాల్గొన్నారు.

# సమావేశాలను విజయవంతం చేయాలి

**చౌటుప్పల్, విశాలభారతి:**






మండల కేంద్రంలో టీయస్ యుటిఎఫ్ మండలఅధ్యక్షులు పి వెంకటరెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం విద్యారంగం పరిష్కారం కోసం కృషి చేస్తున్నఏకైక సంఘం టీఎస్ యుటిఎఫ్ అని అన్నారు.కోర్టు కేసులను పరిష్కరించి ఉపాధ్యాయుల ప్రమోషన్స్ బదిలీలు చేపట్టాలని పెండింగ్ డిఏ లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరులో జరిగే సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర టీఎస్ యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగయ్య,చావ రవి గార్లు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యక్షులు విజయ ప్రతాప్,ప్రధాన కార్యదర్శి శ్రీరామ్, ట్రెజర్స్ సునంద, మండల సోషల్ మీడియా కన్వీనర్ త్రివేణి ప్రసాద్ పాల్గొన్నారు.



# డీసీపీకి శుభాకాంక్షలు తెలిపిన పాస్టర్స్

## అసోసియేషన్,పాస్టర్స్ పెలోషిప్ నాయకులు

**సూర్యాపేట, విశాలభారతి:**

డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జి.రవి ని శనివారం సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్, పాస్టర్స్ పెలోషిప్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్స్ పెలోషిప్ గౌరవ అధ్యక్షులు బిషప్ సి. హెచ్. సాల్మన్ రాజు వారి కొరకు ప్రత్యేక ప్రార్ధన చేశారు,గౌరవ సలహా దారులు రెవ. డా. పి. జాన్ మార్క్ ఆశీర్వదించారు. సూర్యా పేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యాపేట నియోజకవర్గ మరియు పట్టణ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, రెవ. ఐ. గాబ్రియేల్ శాలువాతో వారిని సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఆర్చ్ బిషప్ యం. పి. హెచ్. హెచ్. మోజెస్,సీనియర్ పాస్టర్ రెవ. డా. రెమడాల రూబెన్, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్, కోశాధికారి శ్యాగ యాకోబు, పట్టణ కోశాధికారి ఆర్ స్పర్జన్ రాజు, పట్టణ కన్వీనర్ పాస్టర్ వి. పిలిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమ బియ్యం పట్టివేత



**గరిడేపల్లి, విశాలభారతి:**

ప్రజా పంపిణీ బియ్యం పోలీసులు పట్టుకున్న సంఘటన శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగింది. స్థానిక ఎస్ఐ ఈ. సైదులు తెలిపిన వివరాల ప్రకారం సర్వారం నుంచి అబ్బిరెడ్డి గూడెం క్రాస్ రోడ్డు మీదుగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేశామని, ఈ క్రమంలో ఒక వాహనం అనుమానస్పదంగా రాగా అట్టి వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో దాదాపు 20క్వింటాళ్ళ బియ్యం ఉంది. దీంతో ఆయా వాహనాన్ని పట్టుబడి చేసి డ్రైవర్ ని విచారించగా పెన్ పహాడ్ మండలం నాగుల పాటి అన్నారం గ్రామానికి చెందిన చిలక రాజు రాంబాబు గత కొన్నేళ్లుగా పిండిప్రోలు పర్వతాలు వద్ద పిడిఎస్ బియ్యం రవాణా చేసే వాహనానికి డ్రైవర్ గా పని చేస్తున్నాడు.తన యజమాని ఆదేశానుసారం గుగులోతు రాము అనే వ్యక్తి కలిశాడని, అతను సర్వారం తో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి తక్కువ రేటుకు కొని పిండిప్రోలు పర్వతాలుకు విక్రయిస్తుంటాడు. ఎప్పటిలాగానే ఈ రోజు గూగులోతు రాము పిడిఎస్ బియ్యం లోడ్ చేయించగా, అట్టి వాహనాన్ని మిర్యాలగూడ కు తరలిస్తుండగా పట్టుబడి చేశామని ఎస్ఐ తెలిపాడు.

# ఎమ్మెల్యేకు ధన్యవాదములు

## కాంగ్రెస్ యువజన నాయకుడు విజయ్ నాయక్

**మరిపెడ, విశాలభారతి:**



తెలంగాణ అసెంబ్లీలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇంటర్మీడియట్ కళాశాల, పాలిటెక్నిక్ కాలేజీ పారామెడికల్ కాలేజ్,ఐటి కాలేజీలు నియోజవర్గ వ్యాప్తంగా లేదని అలాగే గత పది సంవత్సరాల నుండి విద్య విద్యాపరంగా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గత పాలకులు నెలకొల్పలేదని విద్యా సమస్యలు కోకోలాలుగా ఉన్నాయని చెప్పుకుంటే ఎక్కడ వేసిన గంగోలు అక్కడే ఉందనే ప్రత్యేక చొరవ చూపి నిరుద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడినందుకు గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ గారికి విద్యార్థి తరపున మరియు నిరుద్యోగుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సి సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**మంచిర్యాల, విశాల భారతి:**

కాసిపేట మండలంలోని కొండ యాప వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్న ప్రదీప్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులు రూ. 1, 20, 00, 000తో నిర్మాణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ హయాంలో మండల అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వుత్తూరి సత్తయ్య పుస్కూరి వంశీ, అప్పాని ప్రభాకర్ మక్కల శీను మాజీ సర్పంచ్ మైదం రమేష్ జనరల్ సెక్రటరీ గోదాటి స్వామి ఎస్సీ సెల్ అధ్యక్షులు చారి మహంకాళి రవి షారుక్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ఆర్మూర్, విశాల భారతి:**

మండల కేంద్రంలో శనివారం నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నందిపేట నందికేశ్వర ఆలయంలో ప్రత్యేక అర్చన అభిషేక కార్యక్రమాలు నిర్వహించి 70 మొక్కలు నాటారు. కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో రామరాజ్యం చూసామని, నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, జెడ్పిటిసి ఎర్రం ముత్యం, మండల పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, నందిపేట్ టౌన్ అధ్యక్షుడు భాస్కర్, నందిపేట తాజా మాజీఉప సర్పంచ్ భరత్, ఎంపీటీసీ బజరంగ్, మాజీ ఎంపీటీసీ హైమద్ ఖాన్, మాజీవార్డు మెంబర్లు తాటికాయల సుభాష్, గంధం సాయిలు, తలవేద రాజేందర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాందేవ్ గౌడ్, బుకసాగర్, దుబాయ్ శీను, దర్వాడి అశోక్, బుక్క లింబాద్రి, భోజ గౌడ్, శేఖర్, ధ్యావతిలింగం, సుంకరి సుమన్,మాడబోయి గణేష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ను కలిసిన కౌన్సిలర్లు



**మంచిర్యాల, విశాల భారతి:**

నూతనంగా బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మల్లారెడ్డిని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఆయన చాంబర్లో కలిసి బొకేను అందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండి ప్రభాకర్, రాము నాయక్, నీలి కృష్ణ, మాటూరి మధు, కొమ్ముల సురేష్, నాయకులు శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి, ఉద్యోగాలను అందిపుచ్చుకోండి

## జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వెంకటరమణ




**మంచిర్యాల, విశాల భారతి:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఎంప్లాయిమెంట్ నమోదు ద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వెంకటరమణ పిలుపునిచ్చారు. శనివారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ టిఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన కెరీర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

### ఎంప్లాయిమెంట్ కార్డుకు దరఖాస్తు చేసుకోండి

18 సంవత్సరాలు నిండిన విద్యార్థులంతా తమ విద్యార్హతలకు అనుగుణంగా ఎంప్లాయిమెంట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వెంకటరమణ సూచించారు. ఇది విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను చూపించడంలో కీలకమవుతుందని తెలిపారు. తమ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

### సద్వినియోగం చేసుకోండి

ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి వారు అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ టి.ఎస్ ప్రవీణ్ కుమార్ విద్యార్థులను కోరారు. కళాశాలకు క్రమం తప్పకుండా వచ్చి ఇక్కడ చేపడుతున్న వినూత్నమైన, విజ్ఞానాత్మకమైన కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పి. శ్రీలత, కెరీర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కాంపల్లి శంకర్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వెంకటరమణ, బెల్లంపల్లి ఎంప్లాయిమెంట్ ఆఫీస్ సిబ్బంది పవన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజయ్యకు మాజీ ఎంపీ శుభాకాంక్షలు

**నారాయణఖేడ్, విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గా నియమితులైన సిరిసిల్ల మాజీ ఎంపీ రాజయ్యను టిపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ షేట్కార్ హైదారాబాద్ లోనీ దిల్ కుష్ గెస్ట్ హౌస్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# టీఎస్ పీఎస్సీ ఫలితాల్లో కల్వకుర్తి యువకుడి సత్తా

## టీపీబీఓ ఫస్ట్ ర్యాంక్ కైవసం



**కల్వకుర్తి, విశాల భారతి:**

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఇటీవల విడుదల చేసిన టీపీబీఓ ఉద్యోగ నియామక పరీక్ష ఫలితాల్లో కల్వకుర్తి పట్టణానికి చెందిన సయ్యద్ సలీమొద్దీన్ కుమారుడు సయ్యద్ సోహేలోద్దీన్ స్టేట్ మొదటి ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా సయ్యద్ సోహేలోద్దీన్ తో పాటు అతని తండ్రి సయ్యద్ సలీమొద్దీన్ లకు టిపిసిసి అధికార ప్రతినిధి, జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్ పట్టణంలోని ఆయన నివాసంలో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ టీపీబీఓ ఫలితాల్లో కల్వకుర్తి పట్టణ యువకుడు స్టేట్ మొదటి ర్యాంకు సాధించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. చదువుతోనే యువతకు ఉన్నత భవిష్యత్తు లభిస్తుందని, యువత లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ శంకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివ, నాయకులు రామస్వామి, సంతుయాదవ్, రవీందర్ రావు, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.



# ఏసిపి కిషన్ గౌడ్ కి కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

**చేవెళ్ల, విశాల భారతి:** చేవెళ్ల మండల కేంద్రంలోని ఏసీపిగా నూతన బాధ్యతలు చేపట్టిన కిషన్ గౌడ్ ను శనివారం చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండనొల్ల రాంరెడ్డి,రామకృష్ణారెడ్డి తో కలిసి ఏసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.




వనస్థలిపురం పోలీస్ స్టేషన్ నూతన ఏసీపీగా నియమితులైన పి.కాశిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సమ్రెడ్డి భుజంగ రెడ్డి.



# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

## లక్ష్య సాధన కోసం విద్యార్థులు నిరంతర కృషి చేయాలి

**కల్వకుర్తి, విశాల భారతి:** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని.. సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఎంపీటీసీల ఫోరం రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రత్యేక అధికారిని అనిత ఆధ్వర్యంలో శనివారం వార్షికోత్సవ కార్యక్రమంతో పాటు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యను అభ్యసించాలని అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో పదికి పది జిపిఏ పాయింట్లు వచ్చిన విద్యార్థినిలకు రూ.5వేలు నగదు బహుమతి ప్రకటించారు. ఈ విద్యాలయాల్లో చేరిన బాలికలకు అన్నీ ప్రభుత్వమే భరిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ జంగయ్య, పాఠశాల ఉపాధ్యాయు బృందం, విద్యార్థినిల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# సహకార రంగానికి ముల్కనూరు సహకార సంస్థ ఆదర్శం

## అవగాహనతో కూడిన సభ్యుల భాగస్వామ్యం అవసరం

**భీమదేవరపల్లి, విశాల భారతి :**
సహకార రంగానికి ముల్కనూరు సహకార సంస్థ ఆదర్శంగా నిలుస్తుందని ప్రొఫెసర్ ఎస్ఎల్ఎన్ టి శ్రీనివాస్ తెలిపారు. భారతదేశంలో గ్రామీణ సహకార రుణ పరపతి వ్యవస్థను బలోపేతం చేయటంలో భాగంగా సహకారం ద్వారా సమృద్ధి అనే నినాదానికి అనుగుణంగా భారతదేశంలో సహకార రంగంలో ప్రతిష్టాత్మకంగా పనిచేస్తున్నటువంటి ములకనూరు సహకార సహకార గ్రామీణ పరపతి,మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో క్రమశిక్షణ,సమర్ధత కలిగిన సిబ్బంది ద్వారా సభ్యులకి అన్ని రకాల సేవలు అందించే సంస్థగా దేశంలోనే లోనే ఆదర్శప్రాయమైన సహకార సంస్థగా పేరు పొందినదని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను తరచుగా ఏర్పాటు చేయడం వలన సంఘ సభ్యులలో ఉత్సాహాన్ని, వారి భాగస్వామ్యాన్ని పెంచడానికి దోహదపడతాయని సంఘ సిబ్బంది అభిప్రాయపడ్డారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా గట్ల నర్సింగాపూర్ ముత్తారం జిలుగుల,భీమదేవరపల్లి గ్రామాల నుంచి సంఘ సభ్యులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




# నేడు కావాల్సింది ఆచరణాత్మక భాషా విధానం

## ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు




**శేరిలింగంపల్లి,విశాలభారతి:**
తెలుగు భాష అభివృద్ధి, అది చదువుకునే వారికి ఉపాధి అవకాశాలు రావాలంటే ఆచరణాత్మక భాషా విధానం కావాలని, సమాజంలో వాస్తవాన్ని పాఠ్యాంశాల భోధనలన్నీ ఆచరణాత్మకంగా ప్రభుత్వాలు అమలు చేయాలని హెచ్ సి యు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలుగు మహా కాంగ్రెస్ సభలలో తెలుగు శాఖల అధ్యక్షులు సమావేశంలో పాల్గొని 'వర్తమాన తెలుగు భాషా సాహిత్యాల గమనం, గమ్యం' అనే అంశంపై మాట్లాడారు. ఈ సమావేశానికి ఉస్మానియా తెలుగు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య చింతకింద కాశ్మీర్ అధ్యక్షత వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న నూతన విద్యా విధానం (2020) ప్రకారం మాతృభాషలకు అత్యధిక ప్రాధాన్యాన్ని ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆచరణలో సంస్కృతం ఇంటర్మీడియట్ తో పాటు డిగ్రీలో కూడా కంపల్సరీ అవుతున్న స్థితి కనిపిస్తుందని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తెలుగు సిలబస్ రూపకల్పనలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించుకోవాలని, అలా చేయడానికి విశ్వవిద్యాలయాల కేంద్రంగా స్వయంప్రతిపత్తిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆచార్య దార్ల సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందే తెలుగువారి భాష, సాహిత్యం, సంస్కృతి, చరిత్రలను దృష్టిలో పెట్టుకొని 'తెలుగు డయాస్పోరా సాహిత్యం'అనే పాఠ్యాంశాన్ని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ వారు రూపొందించి, అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో మాతృభాషల అమలుకోసం వివిధ అధికారిక సంఘాలు ఉన్నప్పటికీ, వాటికి కొన్ని పరిమితుల నేపథ్యంలో తెలుగు కాంగ్రెస్ సమావేశాలు జరగాలనీ, దాన్ని ప్రతి ఏడాదీ నిర్వహించుకోవడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సూచించారు. తెలుగు భాష పూర్తిస్థాయిలో అమలు కావడానికి, పరిశోధనలు జరగడానికి పారిభాషిక నిఘంటువులు, నిఘంటువులు, మిశ్రమం భాషా నిఘంటువులు రూపొందించుకున్నప్పుడే ఆలోచనకు ఆచరణతోడవుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో దేశ వ్యాప్తంగా ఉన్న తెలుగు శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి ఆచార్య గంపా వెంకటరామయ్య, ఆలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం నుండి ఆచార్య పఠాన్ కాశీమ్ ఖాన్, తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఆచార్య రెడ్డి శ్యామల, తెలంగాణ విశ్వవిద్యాలయం నుండి ఆచార్య పి.కనకయ్య, ఆచార్య లావణ్య, యోగివేమన విశ్వవిద్యాలయం నుండి ఆచార్య పార్వతి, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నుంచి ఆచార్య సుభాషిణి, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుండి ఆచార్య రజని, పాలమూరు విశ్వవిద్యాలయం నుండి ఆచార్య సుధారాణి, ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం నుండి డా.గరికిపాటి గురజాడ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన బిల్లు ఆమోదం హర్షనీయం



**మందమర్రి టౌన్, విశాల భారతి:**
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో బీసీల కుల గణన సమగ్ర బిల్లు ఏకగ్రీవ తీర్మానంతో ఆమోదించడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్ తెలిపారు. శనివారం పట్టణంలోని బీసీ సంఘం కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిల్లుపై హర్షం వ్యక్తం చేస్తూ ఈ బిల్లుతో బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, ఉపాధి అవకాశాలలో మేమేంతో మాకంతా అనే వాటా దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాల ఫలితంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో కుల గణన తీర్మానం చేసి, ఆమోదించడం పై పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, తదితర మంత్రులకు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన విభాగం చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల సతీష్, మండల ఇంచార్జ్ ఎండి జమాల్, నాయకులు శ్రీనివాస్, చోటు, వినయ్, నిఖిల్, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లిలోని ప్రభుత్వ భూములను రక్షించండి

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ భూములను రక్షణ కల్పించి కాపాడాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ను కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి అందిస్తున్న ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, సంబంధిత అధికారులకు చేపట్టే అభివృద్ధి పనులపై పక్క ప్రణాళికలు సిద్ధం చేసే విధంగా ఆదేశించాలని కోరారు.అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడే విధంగా తగు చర్యలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ వి.జగదీశ్వర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# మనిషిని మనిషిగా దగ్గర చేసే సాహిత్యం రావాలి

- గొప్ప సమాజం ద్వారానే గొప్ప సాహిత్యం పుట్టుకొస్తుంది
- సాహిత్యం ద్వారానే అసమానతలు అంతరించి పోతాయి
- పద్మశ్రీ,మాజీ వీసీ ప్రో.కొలకలూరి.ఇనాక్




**సికింద్రాబాద్, విశాలభారతి:**
మనిషిని మనిషిగా దగ్గర చేసే , సాహిత్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పద్మశ్రీ, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ మాజీ వీసీ ప్రో.కొలకలురి.ఇనాక్ అన్నారు.ఓయూ ఆర్ట్స్ కళాశాల రూమ్ నెంబర్ 133 లో ఓయూ తెలుగు విభాగం ఆధ్వర్యంలో గత మూడు రోజులు జరుగుతున్న తెలుగు సాహిత్య మహాసభ 2024 లో ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గొప్ప సమాజం ఉంటే గొప్ప సాహిత్యం సిద్ధిస్తుందని, సాహిత్యం ద్వారా అన్ని రకాల అసమానతలు తొలగి పోతాయని, అభిప్రాయం వ్యక్తం చేశారు. సాహిత్యం మనం విముక్తి పొంది సమాజానికి వెలుగు ఇవ్వచ్చు అన్నారు. తెలుగు లిటరరీ కాంగ్రెస్ ఏర్పాటుకు వందేళ్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ వేదిక కావడం ఎంతో ఆనందంగా ఉందని కన్వీనర్ ప్రొ. సి కాశీం అన్నారు. తెలుగు శాఖ మూడు రోజులుగా నిర్వహిస్తున్న తెలుగు సాహిత్య మహాసభలు సగటు మనిషిని ఆవిష్కరించిన జానపద సాహిత్యం పై ఎంతో పరిశోధన జరగాల్సిన అవసరం ఉందని ఆచార్య జయధీర్ తిరుమల రావు అన్నారు. ఆచార్య సి. కాశీం అధ్యక్షతన జరిగిన పరిశోధనా విపంచి సమావేశంలో జయధీర్ తిరుమల రావు తన పరిశోధనా ప్రయాణాన్న వివరించారు. ఆనాటి సామాజిక ఉద్యమాలే తన పరిశోధనకు మూల ధాతువును అందించాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా పులికొండ సుబ్బాచారి, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, సంగిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. తెలుగు లిటరరీ కాంగ్రెస్ భావనను దేశవ్యాప్తం చేయాల్సిన అవసరం ఉందని పులికొండ సుబ్బాచారి అభిప్రాయపడ్డారు. ప్రాచీన, ఆధునిక సాహిత్యాలను, మౌఖిక సాహిత్యంతో జమీలిగా అధ్యయనం చేస్తేనే అది సమగ్రమవుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఇచ్చిన స్ఫూర్తితోనే ఇతర తెలుగు ప్రాంతాలు తమ విస్తృత సాహిత్యలపై పరిశోధనలు చేస్తున్నాయని డా. సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కమిషన్ ఇచ్చిన చైతన్యంతో 1980లో కాలంలో ఉత్పత్తి కులాల సాహిత్యం పై పరిశోధనలు చేయడం ప్రారంభమైందని డా. సంగిశెట్టి శ్రీనివాస్ అన్నారు. అనంతరం దేశంలోని అన్ని తెలుగు శాఖలకు అధ్యక్షులుగా ఉన్న 25 మంది ఆచార్యులు చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు. తెలుగు భాషా సాహిత్యల గమనం, గమ్యం అనే అంశంపై జరిగిన ఈ సమావేశం తెలుగు సాహిత్య చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిందని వక్తలు అభిప్రాయపడ్డారు. జాతీయ విద్యా విధానం సూచించినట్టుగా తెలుగు శాఖలు పాఠ్యప్రణాళికలు రూపొందించుకొని, నిర్మాణాత్మక కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఉందని హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య గుండెడప్పు కనకయ్య మాట్లాడుతూ తెలుగు కనుమరుగవుతుంది అనే మాటలన్నీ అవాస్తవాలని చెబుతూ తెలుగు భాష ఉనికి పట్ల ఒక ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ చర్చాగోష్ఠిలో ఢిల్లీ విశ్వవిద్యాలయం, అలీఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయం నుంచి కూడా తెలుగు శాఖల అధ్యక్షుల పాల్గొనడం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రాచ్య కళాశాల విభాగాధిపతులు కూడా ఈ చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు. సాహిత్య మూల్యాంకనంపై జరిగిన పానెల్ డిస్కషన్ కు అధ్యక్షత వహించిన ఆచార్య పిల్లలమర్రి రాములు మాట్లాడుతూ, ఉద్యోగుల కల్పన కోణంలోంచే కాకుండా మనల్ని మనం సంస్కరించుకోవడం కోసం సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా నిఖిలేశ్వర్ తెలకపల్లి రవి పాల్గొన్నారు. డిగ్రీ, గురుకుల, జూనియర్ కళాశాలు, పాఠశాలల నుంచి దాదాపు 300 మంది ఎంపిక చేసిన ప్రతినిధులు పాల్గొని ఈ మూడు రోజుల సాహిత్య మహాసభలను విజయవంతం చేశారు.ముగింపు కార్యక్రమం ఇలాంటి సాహిత్య మహాసభలకు కన్వీనర్ గా ఉన్న చింతకింది కాశీం "ఒక అసాధారణమైన ప్రొఫెసర్" అని ఆచార్య కొలకలూరు ఇనాక్ అభిప్రాయపడ్డారు. సాహిత్య మహాసభల ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలంగాణ రావడానికి పాట నిర్వహించిన పాత్ర అద్భుతమని ఆయన కొనియాడారు. గొప్ప సాహిత్యమేదీ అహంకారంతో ఉండదని ఆయన అన్నారు. ఈ ముగింపు సభలో ఆత్మీయ అతిథిగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. చింతా గణేష్, రిజిస్ట్రార్ ప్రొ.పి. లక్ష్మి నారాయణ, ప్రముఖ కవి తొమ్మంగి వేణుగోపాల్ పాల్గొని మహాసభలు జరిగిన విధానాన్ని అభినందించారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. పలువురు శ్రమ జీవులను ఘనంగా సన్మానించారు.



# సమాజ సేవలో రాణిస్తున్న యువత

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** ఉన్నత చదువులు చదివినప్పటికి సమాజం లో తమవంతు భాద్యతలు నిర్వహించాలనే సదుద్దేశంతో ఎంతో మందికి మార్గదర్శకంగా నిలుస్తున్నారు అక్షిత ఫౌండేషన్ ఛైర్మెన్ సన్నీ కుమార్ రాపాక. అక్షిత ఫౌండేషన్ అనే సంస్థ ద్వారా ఎంతో మంది నిరుపేదలకు అండగా ఉంటూ తనకు తోచినంతలో ఉచితంగా అన్నదాన కార్యక్రమాలు,ఆర్థిక సహాయాలు,నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. ప్రభుత్వ పాటశాల విద్యార్థులకు ఉచితంగా బాగ్ లు, నోట్ పుస్తకాలు, షూస్, స్టేషనరీ అందజేయటం,బడికి రాని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారిని స్కూల్ లో చేర్పించడం,నిరుపేదలు బట్టలు, దుప్పట్లు పంచటం, చలివెంద్రాలు ఏర్పాటు, అనారోగ్యం తో బాధ పడుతున్నారు వృద్ధులను హాస్పిటల్ లో చేర్పించటం లాంటి కార్యక్రమాలు నిర్వహించిన గొప్ప మనసును చాటుకున్నారు. అంతే కాకుండా సమాజంలో జరిగే అవినీతిని ప్రశ్నిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న సన్నీ కుమార్ రాపాకని పలువురు ప్రశంసిస్తున్నారు.





# ఘనంగా మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**విశాలభారతి,కీసర:**

మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కీసర గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన కీసర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. కీసర మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కీసర నుండి కాంగ్రెస్ నాయకులు అంతా కలిసి ప్రతాప్ సింగరంలోని మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి నివాసానికి వెళ్ళి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర జంగయ్య యాదవ్ తో కలిసి కేక్ కట్ చేసి శాలువా కప్పి ఘనంగా సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కీసర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల కృష్ణ,వైస్ ఎంపీపీ సత్తి రెడ్డి,మాజీ అధ్యక్షుడు తటకం వెంకటేష్,శివలింగాల శ్రీనివాస్,కీసర మాజీ ఉప్పసర్పంచ్ లక్ష్మణ్ శర్మ,కీసర గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి రవీందర్,కీసర వార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్ కుమార్ రెడ్డి,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు చిక్కుడు రమేష్,ముద్దం రాజు,పోషబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.



## కీసరలో జ్యోతి రావు పూలే జన్మదిన వేడుకలు



**విశాలభారతి,కీసర :**

కీసర ప్రధాన కూడలిలో జ్యోతి రావు పూలే జన్మదిన వేడుకలు నిర్మావహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూవుల వేసి పాల అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జ్యోతి రావు పూలే ఆశయాలు ప్రతి ఒక్కరికి తెలిసేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్,కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి రవిందర్,కీసర మాజీ వార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్ కుమార్ రెడ్డి,కీసర గుట్ట ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు గుర్రం లక్ష్మ రెడ్డి,బాల స్వామి,బార్లపాటి జయరాం,శివరాం రెడ్డి,మ్యాజి వార్డు సభ్యుడు బల్ నర్సిహ్మా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రామలింగేశ్వరుడి కళ్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్పా దంపతులు
- కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి వెంకట్ రెడ్డి





**నార్కట్ పల్లి, విశాలభారతి:**

త్రేతాయుగంలో వెలసి జగత్ విద్యాదిగాంచి సమస్త ప్రజలకి ఇలవేల్పుగా ఉండి సమస్త కోరికలు తీరుస్తున్నటువంటి శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. నార్కట్పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలో రథసప్తమి సూర్య జయంతిని పురస్కరించుకొని ఇక్ష్యాద్రి క్షేత్రంలో శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామిని వేకువజామునే వేదమంత్రోచ్చారణల మధ్య మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో పలు రకాల పుష్పాలతో స్వామివారికి అలంకరణ చేసి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.స్వామివారి కల్యాణానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రోడ్లు భవనాల శాఖ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని స్వామివారికి తలంబ్రాలు పోసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి కల్యాణానికి తలంబ్రాలు సమర్పించేందుకు భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. దీంతో శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోయింది ఫిబ్రవరి 14 నుండి 21 వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. ఆదివారం అగ్నిగుండాలు నిర్వహిస్తారు. భక్తుల కొంగుబంగారమైన స్వామి వారి కల్యాణాన్ని తిలకించి వారు తెచ్చిన తలంబ్రాలను స్వామివారికి సమర్పించారు. ఆలయ పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయ అధికారులు, పాలక వర్గ సభ్యులు భక్తులకు అన్ని వసతులు కల్పించారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కే మహేందర్ కుమార్, ఆర్డిఓ ఎన్. రవి, డిఎస్పీ కె.శివరాం రెడ్డి, దేవస్థాన ఈవో నవీన్, దేవాదాయ శాఖ డివిజన్ పరిశీలపురాలు ఎం వెంకటలక్ష్మి, నల్లగొండ మున్సిపాలిటీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, సీఐ నాగరాజు, ఎస్ఐలు అంతిరెడ్డి, సైదా బాబు, నార్కట్పల్లి మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, నాయకులు పుల్లెంల అచ్చాలు తదితరులు పాల్గొన్నారు.



## పాలతో ఓయూ శుద్ధి

**ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో శుద్ధి కార్యక్రమంతో నిరసన**

**సికింద్రాబాద్, విశాలభారతి :**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు ఓయూలో కేక్ కట్ చేసిన సందర్భంగా మైల పడిందని ఓయూ ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడు మెడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు పాలతో ఓయూ ప్రాంగణాని శుద్ధి చేశారు. గడిచిన 10 ఏళ్లలో ఒక్కసారి కూడా ఉస్మానియా యూనివర్సిటీ వైపు తిరిగి చూసిన సందర్భం లేదు. ఓయూ నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశాలు వచ్చిన ఓయూ యొక్క సమస్యలు పరిష్కార దిశగా తీసుకువెళ్లని బి ఆర్ ఎస్వీ నాయకులు నేడు ఉస్మానియా లో కెసిఆర్ పుట్టినరోజు సంబరాలు చేయడం సిగ్గుచేటని శ్రీనివాస్ హెచ్చరించారు. చేయాల్సింది కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు సంబరాలు కాదు కేసీఆర్ యొక్క అవినీతి అక్రమాలు మరియు కాలేశ్వరం పై దోచుకున్న అవినీతి అక్రమాల మీద సంబరాలు చేసుకోవాలని నాయకులు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ అధ్యక్షుడు మెడ శ్రీను,వికాస్, వినయ్, శంకర్, రవి, మల్లేశ్, పాల్గొన్నారు.

## కులగణనతో అన్నివర్గాలకు న్యాయం



**భీమదేవరపల్లి, విశాలభారతి:**

రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసేందుకు తీసుకున్న నిర్ణయంతో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు బొజ్జపురి అశోక్ ముఖర్జీ,ఉసకోయిల ప్రకాష్ అన్నారు. మండలంలోని ముల్కనూర్ చౌరస్తాలో పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి కులగణన చేయడం చారిత్రక నిర్ణయంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జక్క వెంకట్ రెడ్డి అధ్వర్యంలో ఘనంగా కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు..

**మేడిపల్లి,విశాలభారతి:**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆనంతరం అనారోగ్య కారణంగా కుడి కాలు కోల్పోయిన మాట్ల క్రాంతి కుమార్, భార్య రేణుక పిల్లలు మౌనిక,మానసలకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి మనో ధైర్యం కల్పించడంతో పాటు కుటుంభం ఆర్ధికంగా నిలదక్కుకునే విధంగా చిరు వ్యాపారం ప్రారంభించుకోవడానికి అవసరమైన నగదు రూ ₹20,000/ ఆర్ధిక సహాయం అందజేసారు. ప్రభుత్వం తరపున సహకారం అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో పాటు అవసరమైన అన్ని సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం కార్పొరేటర్లు, కో ఆప్షన సభ్యులు, నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కెసిఆర్ నూరేళ్లు జీవించాలి: గెల్లు శ్రీనివాస్

**నాగేందర్ రావు, అవినాష్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు ప్రధానం**



**సికింద్రాబాద్, విశాలభారతి:**

నాగేందర్ రావు కొదాటి, అవినాష్ బాలెమ్ల ఆధ్వర్యంలో వివిధ కళాశాలలో తెలంగాణ అభివృద్ధి గురించి నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో అద్భుత కళ ప్రదర్శించిన విజేతలకు శనివారం సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ఎస్ పూజ,రెండవ బహుమతి దినేష్,మూడో బహుమతి పవన్ కుమార్,లకు ముఖ్య అతిథిగా టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ బహుమతులు ప్రధానం చేశారు. కెసిఆర్ నూరేళ్లు జీవించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వామి యాదవ్, జంగం అవినాష్, ప్రధాన కార్యదర్శులు చటారి దశరథ్ ,మేకల రవి, వెలుపుకొండ వెంకటేష్, జంగయ్య, షఫీ , నాగరాజు ,ప్రశాంత ,విజేందర్ రమేష్ గౌడ్ ,మిథున్ , రామకృష్ణ , ప్రవీణ్ ,శ్రీను నాయక్ ,నిఖిల్ ,వంశీ ,నవాస్ సాయి,నవీన్,అజిత్,దినేష్, వినయ్, పాల్గొన్నారు.



## వైన్ షాప్ పర్మిషన్ రద్దు చేయాలి

**బోడుప్పల్ ,విశాలభారతి:**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రధాన రహదారిపై సిద్ధార్థ పబ్లిక్ హై స్కూల్ ఎదురుగా జనవాసాలు, విద్యా సంస్థల మధ్యలో ఏర్పాటు చేసిన శ్రీ సింధూర వైన్స్ పర్మిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాలనీ వాసులు ధర్నా చేపట్టారు. ఎస్ వి ఎస్ ప్రైడ్ సిఎన్ఆర్ అపార్ట్మెంట్, విద్యాసంస్థలు, కాలనీల మధ్య వైన్స్ ఏర్పాటు చేయడం వల్ల ఇళ్ల నుంచి మహిళలు బయటకు రావాలంటే భయపడుతున్నామని స్థానికులు చెప్పారు. ఈ విషయంపై నెల రోజులుగా ఎక్సైజ్ అధికారులకు, మున్సిపల్ అధికారులకు, ఫిర్యాదు చేసిన ఎవరూ స్పందించలేదని వాపోయారు. సింధూర వైన్స్ ని వెంటనే వేరే ప్రాంతానికి తరలించాలని తమకు చేయాలంటూ నినాదాలు చేశారు. న్యాయం జరగకపోతే ప్రతిరోజు ధర్నా కార్యక్రమాలు చేపడతామని స్థానిక ఎస్ వి ఎస్ ఫైట్ సిఎన్ఆర్ అపార్ట్మెంట్ వాసులు తెలిపారు. కాలనీ వాసుల ఆందోళనకు ఏఎస్ఐఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు.






## పోటీ పరీక్షల మెటీరియల్ పంపిణీ

**సికింద్రాబాద్, విశాలభారతి:**

మాజీ సీఎం ,బి ఆర్ ఎస్ అధినేత, కేసీఆర్ 70వ జన్మదినం సందర్భంగా శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట బి ఆర్ ఎస్ నాయకులు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగబాలు హాజరై విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కను నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం తుంగ బాలు మాట్లాడారు. ఉద్యోగాల నిమిత్తం పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. *యాదాద్రి "శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ముందుకాలంలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి దేశ రాజకీయాలను శాశించే స్థాయికి కేసీఆర్ ఎదగాలని తుంగ బాలు అన్న పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు బండారి వీరబాబు,కొంపల్లి నరేష్, గుంటి ప్రభాకర్, శ్రీను నాయక్, మన్నే ప్రభాకర్, వెంకటేష్, వల్లమల్ల సూర్యప్రకాష్, రవీంద్ర నాయక్, సురేష్, రాంబాబు, అఖిల్, అజయ్, సూర్య కుమార్, అశోక్, చిరంజీవి, మహేష్, వెంకటేష్, భారత్ పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక





# రాబిన్‌హుడ్ మున్నార్ షెడ్యూల్ పూర్తి

హీరో నితిన్, టాలెంటెడ్ మేకర్ వెంకీ కుడుములతో చేస్తున్న చిత్రంలో 'రాబిన్‌హుడ్'గా అందరినీ అలరించబోతున్నారు. ఈ సక్సెస్ ఫుల్ కాంబో యూనిక్, క్రేజీ ప్రాజెక్ట్‌తో రాబోతోంది. టైటిల్ గ్లింప్స్ అందరి దృష్టిని ఆకర్షించింది. నితిన్ పాత్రను పరిచయం చేసిన గ్లింప్స్ ఫన్నీగా ఉంది, అదే సమయంలో, కాన్సెప్ట్ , ప్రెజెంటేషన్ పరంగా సరికొత్తగా వుంది. విజయవంతమైన నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. రాబిన్‌హుడ్ కీలక షెడ్యూల్ తాజాగా మున్నార్‌లో పూర్తయింది. ఈ షెడ్యూల్‌లో ముఖ్యమైన టాకీ పార్ట్స్, నితిన్, ఇతర నటీనటులపై భారీ యాక్షన్ బ్లాక్‌ను చిత్రీకరించింది టీం. త్వరలోనే సినిమా తదుపరి షెడ్యూల్‌ను ప్రారంభించనున్నారు. నితిన్ సరికొత్త పాత్రలో కనిపించనున్న ఈ సినిమాలో ట్రెండీ లుక్‌లో అలరించనున్నారు. నట కిరీటి రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఇండియన్ పుష్ప ది రైజ్ ప్రదర్శన

అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియన్ సినిమా తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు దక్కిన విషయం అందరికి తెలిసిందే. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన ఇటీవల బెర్లిన్ 74వ ఇంటర్నేషన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు జర్మనీకి చేరుకున్నారు. ప్రస్తుతం ఐకాన్‌స్టార్ బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో వున్నారు. కాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్.. ఎంతటి సంచలన విజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్ లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతోపాటు.. తనకు జాతీయస్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగా పుష్ప నిలిచింది. దీంతో దీనికి సీక్వెల్ గా తెరకెక్కుతోన్న పుష్ప2 ద రూల్ చిత్రం పై భారీ అంచనాలు పెరిగాయి. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే తాజాగా బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్‌గా పుష్ప ది రైజ్ చిత్రాన్ని స్పెషల్ స్క్రీనింగ్ చేశారు నిర్వాహకులు. దీంతో పుష్ప ది రైజ్‌కు దక్కిన అరుదైన గౌరవంతో ఐకాన్ స్టార్ అభిమానులు ఆనందంలో వున్నారు.

# #SK21పాన్ ఇండియా మూవీ టైటిల్ 'అమరన్' టీజర్ రిలీజ్

హీరో శివకార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ ("RKFI), సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెక్ట్ "SK21" టైటిల్‌ను రివిల్ చేశారు. టైటిల్, ప్రధాన పాత్రను రివీల్ చేస్తూ కాశ్మీర్ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం టీజర్ ఫిబ్రవరి 16న లాంచ్ చేశారు. ఈ చిత్రానికి "అమరన్" అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. ఉలగనాయగన్ కమల్ హాసన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, ఆర్ మహేంద్రన్ నిర్మిస్తుండగా, వకీల్ ఖాన్ గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మేజర్ ముకుంద్ వరదరాజన్ నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో, రాహుల్ సింగ్, శివ్ అరూర్ రాసిన "ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్" సిరీస్‌లోని ఒక అధ్యాయం ఆధారంగా రూపొందించబడింది. రచయితదర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి "అమరన్" చిత్రానికి కథస్క్రీన్‌ప్లే కోసం చాలా రిసెర్చ్ చేసి రూపొందిస్తున్నారు. ఇది ఇండియన్ సినిమా మాస్టర్ పీస్‌గా మారడానికి సిద్ధంగా ఉంది. స్టార్ హీరో శివకార్తికేయన్.. నిజ జీవిత హీరో ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంలో ఒక ప్రత్యేకమైన పాత్రలో అద్భుతమైన నటనతో ఆకట్టుకోనున్నారు. మునుపెన్నడూ చూడని డిఫరెంట్ అవతార్ లో కనిపిస్తునంరు. మోస్ట్ ట్యాలెంటెడ్ సాయి పల్లవి ఈ చిత్రంలో హీరోయిన్.





# నేటి భారతం ట్రైలర్ లాంచ్!

ఒకే పాత్రతో...సామాజిక సందేశంతో రూపొందిన చిత్రం నేటి భారతం. భరత్ పారేపల్లి దర్శకత్వంలో డా.యర్రా శ్రీధర్ రాజు నటిస్తూ ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుపుకుంటోన్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ రోజు ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సాంబేష్ మాట్లాడుతూ... నిర్మాత డా. శ్రీధర్ రాజు గారు సినిమా ఇండస్ట్రీకి మంచి చిత్రాలు చేయాలని వచ్చారు. అందులో భాగంగానే తొలి సినిమాగా `మేరా భారత్ మహాన్ అనే ఒక అద్భుతమైన చిత్రం చేసాము. దానికి మంచి పేరొచ్చింది. ప్రస్తుతం ఒకే పాత్రతో శ్రీధర్ గారు నేటి భారతం అనే గొప్ప చిత్రాన్ని తెరకెక్కించారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఈ చిత్రం ద్వారా చూపించారు. ఈ చిత్రం పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నా` అన్నారు. వరప్రసాద్ మాట్లాడుతూ...శ్రీధర్ గారు నాకు మంచి మిత్రులు. ఈ సినిమా చూశాను. సమాజంలో ఉన్న అసమానతలపై ప్రతి ఒక్కరికీ కనెక్టయ్యేలా ఈ చిత్రం అద్భుతంగా తెరకెక్కించారు. ఈ చిత్రం విజయం సాధించాని ఆశిస్తున్నా అన్నారు. నటుడు, నిర్మాత డా. యర్రా శ్రీధర్ రాజు మాట్లాడుతూ... కరోనా తర్వాత వచ్చిన ఆర్థిక, సామాజిక స్థితి గతులపై ఈ చిత్రం ఉంటుంది. ముఖ్యంగా పాలసీ మేకింగ్ తో పాటు ఆ పాలసీల వెనకాల రాజకీయ నాయకులు స్వార్థాలు, వాటి అమలు తీరు ఇలా పలు సోషల్ ఇష్యూస్ పై మా 'నేటి భారతం' చిత్రం చేశాము. కీర్తి శేషులు పెద్దాడమూర్తి గారు ఈ చిత్రానికి అద్భుతమైన మాటలు, పాటలు అందించారు. ఇందులో నేను జర్నలిస్ట్ పాత్రలో నటించాను. దీనికి తెరవెనుక హీరో దర్శకుడు భరత్ పారేపల్లి గారే. తనతో నేను విద్య, వైద్యం మీద మేరాభారత్ మహాన్ అనే చిత్రం చేశాను. దానికి మంచి పేరొచ్చింది. అందులో నేను మంచి పాత్రలో నటించా. ఆ ఇన్ స్పిరేషన్ తో ఒకే పాత్రతో నేటి భారతం చిత్రం చేశాను. ఈ చిత్రంలో ఏపీ రాజధాని ఇష్యూతో పాటు, విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి సున్నితమైన అంశాల గురించి కూడా చర్చించాము. మా ట్రైలర్ చూసి ఎంతో ఇన్ స్పైర్ అయిన చంద్రబాబు నాయుడు గారు మా చిత్రం ట్రైలర్ రిలీజ్ చేయడమే కాకుండా మా టీమ్ ని ఎంతో అభినందించారు. దీనికి కారణమైన కర్నూల్ కి చెందిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. ఏ వ్యక్తిని కించపరచకుండా కేవలం పాలసీ మేకింగ్ గురించి మాత్రమే మా చిత్రంలో చూపించాము. జర్నలిస్ట్ అంకితభావం, తెగింపు మా చిత్రంలో చూపిస్తున్నాం. ఒక మంచి కాన్సెప్ట్ తో సింగిల్ క్యారక్టర్ తో వస్తోన్న మా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. దర్శకుడు భరత్ పారేపల్లి మాట్లాడుతూ నేటి భారతం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాను. శ్రీధర్ రాజు గారు అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారు అన్నారు.





# సమంతలో మళ్లీ కళ కనిపిస్తోంది

సౌత్ తో పాటు నార్త్ లో కూడా తన సినిమాలు, సిరీస్ లతో మెప్పించిన ముద్దుగుమ్మ సమంత. ఆ మధ్య మయోసైటిస్ కారణంగా సమంత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. ఆ సమయంలోనే మీడియా ముందుకు వచ్చిన సమంత ను చాలా మంది మొహం లో ఛార్మింగ్ మిస్ అయ్యిందని, మునుపటి అందం లేదని కామెంట్స్ చేశారు. అనారోగ్యంతో ఉన్నప్పుడు ఛార్మింగ్ గా ఎలా కనిపిస్తాను అంటూ సమంత అసహనం వ్యక్తం చేసిన విషయం కూడా తెల్సిందే. సమంత మయోసైటిస్ నుంచి బయట పడటం కోసం ఏకంగా ఏడాది పాటు సినిమాలకు దూరంగా ఉండి పూర్తిగా విశ్రాంతి తీసుకుంటూ లైఫ్ ను టూర్స్ తో ఎంజాయ్ చేసింది. తిరిగి సమంత షూటింగ్ మొదలు పెడుతున్నట్లుగా ఇటీవలే ప్రకటించింది. ఒకవైపు షూటింగ్స్ కు హాజరు అవుతూనే మరో వైపు చెన్నైలోని సత్యభామ యూనివర్శిటీలో జరిగిన కార్యక్రమానికి హాజరు అయ్యింది. చాలా కాలం తర్వాత తన హోం టౌన్ లో సమంత సందడి చేయడం, ఆమె ఫేస్ లో సంతోషం కనిపించడం గమనించవచ్చు. ఆ కార్యక్రమంలో సమంత అప్పియరెన్స్ కు ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. సమంత ను మళ్లీ ఇంత అందంగా చూడటం చాలా సంతోషంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సింపుల్ అండ్ స్వీట్ ఔట్ ఫిట్ లో అందాల ఆరబోత చేయకున్నా కూడా కంటికి ఇంపుగా అన్నట్లుగా సమంత లుక్ ఉందని, సమంత ఫేస్ లో మునుపటి కళ కనిపిస్తోందని ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఖుషి సినిమా తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన సమంత మళ్లీ ఏ తెలుగు సినిమా తో వస్తుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాదిలో ఆమె నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ తో పాటు ఒక హిందీ సినిమా విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. తెలుగు సినిమాల విషయమై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది.

# 29న 'గామి' థియేట్రికల్ ట్రైలర్

మానవ స్పర్శను అనుభవించలేని అరుదైన వ్యాధితో బాధపడుతున్న అఘోరా పాత్రలో మాస్ కా దాస్ విశ్వక్ సేన్‌ని ప్రజెంట్ చేయాలనే బేసిక్ ఐడియా అప్ కమింగ్ మూవీ 'గామి' పై క్యూరియాసిటీని పెంచింది. విద్యాధర్ కాగిత దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రన్ని కార్తీక్ కల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించారు, ఈ అడ్వెంచర్ డ్రామాకి క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ సమర్పిస్తోంది. ఫస్ట్ లుక్, మేకింగ్ వీడియో ఇతర ప్రమోషనల్ కంటెంట్ ఆసక్తిని రేకెత్తించాయి. తాజాగా 'గామి' ప్రధాన పాత్రలను పరిచయం చేయడానికి ఒక చిన్న టీజర్‌తో ముందుకు వచ్చారు. విశ్వక్ సేన్ తన సమస్యకు నివారణను చెప్పే వాయిస్ ఓవర్‌తో వీడియో ప్రారంభమవుతుంది. ఎంజీ అభినయ, చాందిని చౌదరి, ఇతర ముఖ్యమైన పాత్రలు ఒకదాని తర్వాత మరొకటి పరిచయం చేయబడ్డాయి. చివరగా, విశ్వక్ శంకర్ అనే అఘోరాగా పరిచయం అయ్యారు. "ఇవన్నీ దాటుకొని నా వల్ల అవుతుందంటారా ?" అని విశ్వక్ చెప్పడం ఆసక్తిగా వుంది. చివరి విజువల్స్‌లో విశ్వక్, చాందిని హిమాలయ పర్వతాలను ట్రెక్కింగ్ చేస్తున్నట్లు చూపించారు. గామి టీజర్‌లోని పాత్రలు చాలా ఎక్సయిటింగ్ గా వున్నాయి. టీజర్ ద్వారా అనౌన్స్ చేసినట్లు ఫిబ్రవరి 29న థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.